
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
సోమవారం 07, ఆగష్టు 2023 16 పేజీలు



# టీఎస్ఆర్టీసీ బిల్లు 2023కు శాసన సభ ఆమోదం

**ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఎవ్వరు ఊహించని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం మేరకు ఆర్టీసీ ఉద్యోగులను



- పేదల పట్ల ఉదారత ఉండాల్సిందే
- క్వాలిఫైడ్ టీచర్ల నియామకం ఉన్నదా
- విద్యార్థుల బ్యాంక్ అక్కౌంట్లపైనా యాజమాన్య పెత్తనాలు

# ప్రయివేట్ విద్యపై నియంత్రణ.. ఏదీ..?

**నిబంధనలకు విరుద్ధంగా ఫీజులంటూ విమర్శలు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త :
ప్రైవేటు విద్యా విధానం మీద చాలా కాలంగా అనేక ఆరోపణలొస్తున్న విషయం తెలిసిందే. నర్సరీ మొదలుకుని డిగ్రీ దాకా వ్యవస్థలు నిబంధనలను అతిక్రమిస్తున్నట్లు అనేక సందర్భాల్లో పాఠశాలల కళాశాలల గుట్టు రట్టువుతూనే ఉంది. స్కాలర్‌షిప్స్ కోసం కాచుక్కూర్చుని కొందరు నిర్వాహకులు బ్యాంకుల వద్దనే వాటిని లాగేసుకుంటున్న దౌర్భాగ్య పరిస్థితులూ చాలా కాలంగా కొనసాగుతున్నాయి. పేద మధ్య తరగతి విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధిని కోరుతూ కొన్ని సంస్థలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నప్పటికీ, చాలా మంది మాత్రం కేవలం తమ ప్రాంగణాలను అంగళ్ళుగా మార్చేశారనేది నిర్వివాదాంశం. కూలికి పోతేనే తప్ప ఆ పూట తిండికి గత్యంతరం లేని అభాగ్యుల పిల్లల వద్ద కూడా కొందరు ఫీజులంటూ కిరాతకంగా ప్రవర్తిస్తున్న వాస్తవాలు అనేకం బయటకు వస్తున్నాయి. ఇదేమని ప్రశ్నిస్తే లేదులేదంటూ అడ్డంగా బొంకుతున్నారనే నిందలు మోస్తున్నారు.

2వ పేజీలో...



# కాంగ్రెస్ సభలో.. కడసారి చూపు

ఖమ్మం, ప్రభాతవార్త
ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లాతో ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు అవినావభావ సంబంధం ఉంది. గత నాలుగు దశాబ్దాలుగా అనేక మార్లు ఖమ్మం వేదికగా గద్దర్ తన గళం వినిపించారు. కాగా ఇటీవల కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సభకు హాజరైన ఆయన కడసారి ఖమ్మం జిల్లా ప్రజలతో మమేకమయ్యారు. ఖమ్మంలో నిర్వహించిన సభకు రెండు గంటల ముందే హాజరైన గద్దర్ అందరికీ అభివాదం చేస్తూ సభలో సందడి చేశారు. సభ ప్రారంభంలోనే రాహుల్ గాంధీని ముద్దాడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇదే ఖమ్మం జిల్లా ప్రజానీకానికి కడసారి చూపుగా మారడం ఆయన అభిమానులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.



5వ పేజీలో...

# కలగా మారిన.. లెదర్ పార్క్ ఏర్పాటు

- 'లిడ్‌క్యాప్'తో 150 కుటుంబాలకు ఉపాధి ఆసరా
- 22ఏళ్ళుగా ఆశలపల్లకిలో దళిత పేద కుటుంబాలు




మధిర, ప్రభాతవార్త : దళితుల అభ్యున్నతి దిశగా ప్రభుత్వాలు చేస్తున్న హామీలు ఇస్తున్న నిధులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వారి జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకురాకపోవడం పరిపాటిగా మారాయి. ఏళ్ళ క్రితం నుండి వారి జీవన వృత్తిగా ఉన్న చర్మకార వృత్తి ద్వారా ఉపాధి కల్పించేందుకు నాటి ప్రభుత్వం'లిడ్ క్యాప్' ద్వారా ప్రణాళికలు చేసి అమలుకు పునాదులు వేసిన నాటి ప్రభుత్వాలు మారాయి.. రాష్ట్రమే విభజనతో స్వరాష్ట్రం ఏర్పడినా ఆ ఉపాధి కల కలగానే మిగిలిపోయింది. దళితుల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధిలేని దిశగా వ్యవహరిస్తున్న పరిస్థితులు ఎప్పటికైనా మారకుండా పోతాయా అన్న ఆశ సిఎం కెసిఆర్ ఇటీవలి ప్రకటించిన 'దళితబంధు'తో చిగురింప చేసింది. నిరుపేదలైన సుమారు 150కి పైగా కుటుంబాలకు ఆసరాగా, యువతకు ఉపాధిని కల్పించే'లెదర్‌పార్క్' నిర్మాణం చేపట్టాలన్న కోరిక మరో మారు దళిత యువత నుండి వెలువెత్తుతోంది..



2వ పేజీలో...

# ఘోర రోడ్డు ప్రమాదం

- స్నేహితుల రోజు.. స్నేహితుల మృతి
- అతివేగమే ప్రమాదానికి కారణం...
- తిరిగిరాని లోకాలకు వెళ్లిన మిత్రులు
- అక్కడిక్కడే మృతి చెందిన ఇద్దరు యువకులు
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పాల్వంచ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:
"వారిద్దరూ ఒకే కాలేజీ... ఒకే బేంచ్... దోస్త్ మేరా దోస్త్ అంటూ రోజూ కలుసుకునే వారు... స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అన్నట్లుగా



మెయిన్ పేజీలో...

# మేం కచ్చితంగా పోటీ చేస్తాం

- అసెంబ్లీలో ప్రవేశించాలనేదే ధ్యేయం
- సీపీఐ, సీపీఎం ఇద్దరం కలిసి పోటీ
- బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది
- అణిచివేయాలని చూస్తే సహించం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



# ప్రైవేటు విద్యపై నియంత్రణేది ?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫీజు రీఎంబర్స్‌మెంట్ మీద ముందుగానే విద్యార్థినీ విద్యార్థులతో అగ్రిమెంట్లు కుదుర్చుకుని, వారి ఏటిఎం కార్డులను స్వాధీనపరచుకుని, అక్కౌంట్స్‌లో జమ అయిన తరువాత సెక్యూరిటీ గార్డుల మాదిరి దగ్గరుండి మరీ డ్రా చేసుకుంటున్నట్లు తీవ్ర స్థాయిలో విమర్శలున్నాయి. ఈ నేపధ్యంలో అసలు ఫీజుల విషయంలో ప్రభుత్వ పరంగా ఉన్న నిబంధనలేమిటో ఒక్కసారి గమనిద్దాం.

**విధిగా రికార్డులు నిర్వహించాలి :**

ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్: 1 రూల్స్1993/ తేదీ: 01.01.1994 ద్వారా మనకంటూ ఒక విధివిధానముడున్నది. ఎస్టాబ్లిష్‌మెంట్ అండ్ రికగ్నిషన్ చట్ట పరిధిలోనే ఫీజుల నియంత్రణకోసం 19.02.2022 తేదీన ప్రభుత్వం క్యాబినేట్ సబ్ కమిటీని కూడా వేసింది. దీనికన్నా ముందు ఆర్‌సి నెంబర్:ఎస్‌పిఎల్/ఎడిసి/ఇఎల్ఇ-ఇడిఎస్/సిఎస్/2015: తేదీ:12.06.2015 ద్వారా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఫీజుల పై మార్గదర్శకాలు విడుదల చేశారు. ఎవ్వైతే విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నారో అందులో 5శాతం యాజమాన్యానికి కేటాయించాలి. 15శాతం భవనాల అద్దె, విద్యుత్, మంచినీరు, స్టేషనరీ, ఆడిటింగ్ ఖర్చులు, లైబ్రరీపుస్తకాల సేకరణ, కెమికల్స్, ఇత్యాది ల్యాబొరేటరీ అవసరాలకు వాడాలి. ఇంకో 15శాతం అదనపు తరగతుల బోధన, అదనపు కోర్సులకు, సంస్థ అప్‌గ్రేడేషన్‌కు వినియోగించాలి. 50శాతం ధనాన్ని మాత్రం ఉపాధ్యాయుల లేదా ఇతర సిబ్బంది వేతనాలు అలానే ఓ 15శాతాన్ని వారి గ్రాట్యుటీ, ప్రావిడెంట్‌ఫండ్, గ్రూప్ ఇన్స్యూరెన్స్ లకు కేటాయించమని ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. ఈ లెక్కలన్నీ చూసుకుని ఫీజులు నిర్ధారించి, ప్రతీ జమా ఖర్చుకీ ప్రతీ పాఠశాల లేదా ప్రతీ కళాశాల వారు ప్రత్యేకంగా రికార్డులను నిర్వహించి వాటిని సంబంధిత ప్రభుత్వ పర్యవేక్షణాధికారికి ఇచ్చితీరాలని చెప్పారు. అందులో ఆ విద్యాసంస్థల్లో నియమించబడిన ఉపాధ్యాయులు-అధ్యాపకుల విద్యార్హతలు ఖచ్చితంగా పొందుపరచాలన్నారు. క్వాలిఫైడ్ కాకుంటే వారు బోధనకు అనర్హులని కూడా ఆంక్షలు విధించారు.

ఎడ్యుకేషనల్ ఏజన్సీస్ గవర్నమెంట్ బాడీ ద్వారా ఆడిటర్స్‌ని నియమించి, థరోగా ఆడిటింగ్ జరిపించాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించరు. జిఓ1 లోని రూల్20 ద్వారా ఈ ఆడిటింగ్ ప్రక్రియని జరిపించి, ఏటా విధిగా సెప్టెంబర్-30 కి నివేదికలు సమర్పించాలి. ప్రతీ విద్యాసంస్థకూ ప్రత్యేక అక్కౌంట్ ఉండాల్సిందే. ఇక్కడ ఇంకో విషయం ఏమంటే 25శాతం మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యాబోధన అందించాలి. ఈ బాధ్యత ఆయా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలదే. విద్యుత్, బల్లలు, బ్లాక్‌బోర్డులు, గాలివెలుతురూ బాగా వచ్చేందుకు అనువైన తరగతి గదులు, మంచి నీరు, ఇత్యాది మౌలిక సదుపాయాల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని చెప్పారు. ప్రతీ సంస్థలో ఫస్ట్‌ఎయిడ్ సదుపాయాలుండాలి. ముఖ్యంగా క్వాలిఫైడ్ టీచర్లను నియమించాలి. ఇవి నిబంధనలు.

**మరి ఎం జరుగుతున్నది ?**

చాలా విద్యాసంస్థల్లో ఈ నియమ నిబంధనలు సక్రమంగా జరగడంలేదనే ఆరోపణలున్నాయి. ఇందాకే చెప్పుకున్నట్లు ముఖ్యంగా ఫీజుల విషయంలో కొందరు పీడించుకుని తింటున్నారు. అనేక చోట్ల బాలికల పట్ల వేధింపుల వార్తలు కూడా వింటున్నాం. నిజానికి ఈ ఆరోపణల్లో సంబంధిత యాజమాన్యాలు నిస్కారణంగా చేయని తప్పుకు కూడా నిందలు పడుతున్నారు కూడా. ఐతే ఈ రూల్స్‌ని తుచ తప్పకుండా పాటించడానికి పట్టణ ప్రాంతాల్లో అనేక సమస్యలు విద్యాసంస్థలకు కూడా ఎదురవుతున్నాయి. అనేకమంది ఫీజులు ఇవ్వకుండానే వెళ్ళిపోతున్నా, యాజమాన్యాలు ఏమీ చేయలేని పరిస్థితి ఉన్నదని కొందరు యజమానులు వాపోతున్నారు. మారిన నేటి ఆధునిక సమాజంలో మొబైల్‌ఫోన్ల నియంత్రణ సవాల్‌గా తయారయిందని, వీటివల్ల విద్యాసంస్థల నిర్వాహకులకు తలనొప్పులు పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. ఏదో గుడ్డకాల్చిమీదవేయడం కాదు కానీ..కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలమీద మాత్రం చాలా ఆరోపణలు ఆధారాలతో సహ ప్రభాతవార్త వద్ద ఉన్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

కలిసి మెలిసి ఉండే వారు... వారి స్నేహానికి గుర్తుగా... వారి నిజమైన స్నేహానికి నిదర్శనంగా ఆదివారం స్నేహితుల దినోత్సవం కావడంతో మరింత సంతోషంగా గడిపేందుకు అందరూ ప్లాన్ చేసుకున్నారు... ఒక చోటకు చేరి ఆడిపాడి సందడి చేసుకున్నారు... అప్పటి వరకు అందరితో కలిసి ఉన్న వారిద్దరూ ఒక్కసారిగా రోడ్డు ప్రమాదానికిగురై మృతి చెందిన వార్త తెలియగానే మిగిలిన వారంతా నిర్ఘాంతపోయారు... అరే... వారిద్దరు ఇప్పుడే కదరా... మనతో ఉన్నారు... ఇప్పటి వరకు ఎంజాయ్ చేశాం కదరా... అంతలో ఏమైంది రా అంటూ అందరూ ఆశ్చర్యచకితులయ్యారు..." స్నేహితుల దినోత్సవం నాడే స్నేహితులు మృత్యువాత పడటం అందరినీ కలచి వేసింది. ఒకే బండిపై వెళ్తున్న వారు ఒకేసారి మృత్యువాత పడటంతో నిజమైన స్నేహానికి నిదర్శనంగా... జీవితంలోనే కాదుచావులో కూడా స్నేహం వీడిపోదంటూ నిరూపించుకున్నారంటూ ఈ సంఘటనను చూసిన వారంతా కన్నీటి పర్యంతమయ్యారు... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాల్వంచ పట్టణంలోని నవభారత్ వద్ద పాల్వంచ నుంచి స్పోర్ట్స్ బైక్‌పై ఇద్దరు యువకులు అతివేగంగా రావడంతో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఆ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తంతం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన యువకుల్లో ఒకరు నవభారత్‌కు చెందిన మధుకర్‌రెడ్డి, మరొకరు వరంగల్‌నివాసి శివ అని గుర్తించారు. వీరు కేఎల్ఆర్ డిగ్రీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులందరూ కలిసి పార్టీ చేసుకున్నారని తెలుస్తోంది. మద్యం మత్తులో ద్విచక్ర వాహనం అతి వేగంగా నడపటం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చెప్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరద బాధితులకు రోటరీ క్లబ్ చేయూత మరువలేనిది

**గంపోనిపల్లె గిరిజనులకు నిత్యావసర సరుకులు**

**ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకు రోటరీ క్లబ్ కంటోన్మెంట్ సికింద్రాబాద్ వారు నిత్యావసర సరుకులు అందజేయడం మరువలేని సహాయమని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి ఆదేశం మేరకు రోటరీ క్లబ్ వారు స్పందించి ఈ నెల 5న బూర్గుపేటలో 125 కుటుంబాల వరద బాధితులకు, 6న నల్లగుంట గ్రామంలోని గంపోనిపల్లె గ్రామానికి చెందిన 25 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సరుకులను రోటరీ క్లబ్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందజే యడం సంతోషంగా ఉందని అన్నారు.



వరద బాధితులకు సిఎం కేసిఆర్ పరిహారం అందించి ఆదుకుంటారని, ఎవరు కూడా అధైర్యపడవద్దని, ఆందోళన చెందవద్దని ఆయన పేర్కొన్నారు. అతి భారీ వర్షాల కారణంగా ఇలాంటి పరిస్థితి వచ్చిందని, వరద నీటికి పొలాలు కొట్టుకుపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోవడమే గాక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బాధితులకు ఇళ్లు కట్టించడానికి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

సరుకులను రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆర్‌టిఎన్ రామశేషగిరిరావు, సెక్రటరీ ఆర్టీఎన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌టిఎన్ రాజా శ్రీరాం చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఇలాంటి విపత్కర పరస్థితిలో రోటరీ క్లబ్ వారు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయమని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గోవింద్ నాయక్ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిల్లు 2023కు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించిన పక్షం రోజుల్లోనే ఊహించని విధంగా ఉద్యోగుల చిరకాల వాంఛ తీర్చిన కేసీఆర్‌కి ఆర్టీసీ ఉద్యోగుల పక్షాన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా కేసీఆర్ సూచనల మేరకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఉద్యోగులను ప్రభుత్వ సేవల్లోకి తీసుకోవడం) బిల్లు-2023 అసెంబ్లీలో ప్రవేశ పెట్టేఅవకాశం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. ఆర్టీసీని బ్రతికించాలంటే విలీనం తప్ప మారో మార్గం లేదని భావించిన సీఎం కేసీఆర్, దాన్ని ప్రకటించి ఆచరణలో చూపారని, ప్రవేశపెట్టిన బిల్లును సభ ఆమోదించిందని, అందుకు సహచర మంత్రి వర్గానికి, శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో టీఎస్ఆర్టీసీ సంస్థను విలీనం చేసిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు సంబరాలు చేసుకుంటున్నారని, ఇదంతా తెలంగాణ ప్రభుత్వ ఘనతే అని కొనియాడారు.

# జలం తగ్గినా తగ్గని జనం

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

జలం ఉరవడి తగ్గినా ఆ జలపాతం వద్దకు వెళ్లే సందర్శకుల తాకిడి మాత్రం తగ్గట్లేదు. ఇటీవల కొన్ని రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జలపాతం ఉధృతి కూడా తగ్గింది. అయినా ఆదివారం ప్రకృతి ప్రియులైన సందర్శకులు జలపాతాన్ని సందర్శించి సరదాగా గడిపి వెళ్లారు. ఇది గూడూరు మండలంలోని సీతాగానాగారం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం వద్ద ఉన్న పరిస్థితి. వారం రోజుల క్రితం ఎడతెరిపిలేని భారీ వర్షాల నేపథ్యంలో జలపాతం ఉధృతంగా జాలువారింది. ఆ తర్వాత వర్షాలు కురియడం తగ్గిపోవడంతో జలపాతం ఉధృతి కూడా క్రమంగా తగ్గిపోయింది. జలపాతం ఉధృతి నేపథ్యంలో కొన్ని రోజులు ఆ ప్రాంత సందర్శనను అధికారులు నిషేధించారు.

ఆ తర్వాత మళ్లీ అనుమతించడంతో సందర్శకుల తాకిడి యదావిధిగా కొనసాగుతున్నది. అయితే ఇప్పుడు ప్రవాహ ఉధృతి తగ్గినప్పటికీ జలపాతం అందాలను వీక్షించేందుకు వచ్చే వారి సంఖ్య తగ్గడం లేదు. ఈ క్రమంలో ఆదివారం సెలవు దినాన్ని ప్రకృతి ప్రియులు భీమునిపాదం జలపాతం వద్ద ఈ విధంగా గడిపారు. దీంతో అక్కడ ఆ రోజంతా సందడి చోటు చేసుకుంది.

## ప్రొ. జయశంకర్ జీవితం తెలంగాణకు అంకితం

**ఇనుగుర్తి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

అచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జీవితం తెలంగాణకు అంకితమని స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని భస్టాండ్ ఆవరణలో జయశంకర్ 89వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు కూటికంటి మధు,ఎంపిటీసి పింగిలి రజిత శ్రీనివాస్, సర్పంచ్‌లు లాలు తండ సర్పంచ్ రామన్న, ఎంపిటీసిలు మంజుల మంగ్యానాయక్, ధారవత్ చందు, యువజన నాయకులు దార్ల బాస్కర్, వార్డు సభ్యులు గుజ్జునూరి వెంకన్న, పప్పుల యాకన్న, మల్లెపాక రమేష్, బారస నాయకులు కర్ర నరసింహారెడ్డి, గుండ్ర శ్రీనువాస్, వేముల శ్రీనివాస్, నాగేల్లి కిరణ్, ప్రభాకర్, పవన్, నాగరాజు, రజినికాంత్, రాజేష్, మనోజ్, శ్రీకాంత్, శ్రీశైలం, కళ్యాణ్, కృష్ణ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోరంచపల్లి గ్రామంలో వరదముంపు బాధితుల రాస్తారోకో

**మద్దతు తెలిపిన గండ్ర సత్యనారాయణ రావు**

**ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**

**భూపాలపల్లి రూరల్, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని మోరంచపల్లితో పాటు వరద ముంపుతో సర్వం కోల్పోయిన చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని గ్రామాలు వెంకటేశ్వర్లపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుషాపూర్, చైన్‌పాక, రామకృష్ణాపూర్(టి) తదితర గ్రామాల ప్రజలకు తక్షణ సాయం కింద రూ.1లక్ష ఇవ్వాలని, మోరంచపల్లిలో చాలా గేదేలు, ఎడ్లు మృత్యువాత పడ్డాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే సిఎంపై ఒత్తిడి చేసి అసెంబ్లీలో ప్రకటన వచ్చే విధంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ట్రాక్టర్ ఫల్టీ - పలువురికి గాయాలు

**ఇద్దరిపరిస్థితి విషమం**
**ఖమ్మం వైద్యశాలకు తరలింపు**

దమ్మపేటరూరల్, ప్రభాతవార్త : మండలపరిదిలోని అప్పారావుపేట గ్రామ సమీపంలో ఆదివారం ట్రాక్టర్ పల్టీ కొట్టింది. ఈ ఘటనలో షుమారుగా 20 మంది కూలీలు క్షతగాత్రులయ్యారు. మరొక ఇద్దరు తీవ్రగాయాలపాలవ్వడంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించినట్లు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మణిదీప్ తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అప్పారావుపేట లోని పామాయిల్ ఫ్యాక్టరీలో అధనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ యూనిట్ కు అవసరమైన కార్మికులను తెలంగాణ కు చెందిన



కాంట్రాక్టర్ ,బీహార్ నుండి తీసుకువచ్చారు. దమ్మపేట లో నివాసం ఉంటున్న వలస కార్మికులు ఆదివారం ఉదయాన్నే పామాయిల్ ఫ్యాక్టరీకి వెళ్ళేందుకు ట్రాక్టర్ పై సదరు కాంట్రాక్టర్ తీసుకువెళుతున్నారు. షుమారుగా ట్రాక్టర్ ట్రక్కులో ప్రమాద సమయంలో 30నుండి 40 మంది వరకు ఉండి ఉండవచ్చుననే అనుమానాలు స్థానికులు వ్యక్తం చేశారు. దమ్మపేట వైపు నుండి అప్పారావుపేట సమీపంలో ఉన్న చెరువు వద్దకు అతి వేగంతో వస్తూ ములుపు వద్ద అదుపుతప్పింది. దీంతో ట్రక్కు అక్కడికక్కడే పల్టీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ కు ఉన్న ఇనుప యాంగిలర్స్ కూడా ఇరిగి పోయాయని స్థానికులు తెలిపారు. కాగా ప్రమాద ఘటనకు పూర్తి భాద్యత సదరు కాంట్రాక్టర్‌దే అంటున్నారు భాదితులు, విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ యస్సై రవికుమార్ ,అశ్వారావుపేట సిఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థి మృతదేహంతో కాలేజీ ముట్టడికి యత్నం

- అడ్డగించిన పోలీసులు
- బస్టాండ్ సెంటర్‌లో శవంతో ధర్నా
- డీఎస్పీ హామీతో విరమించిన ఆందోళన

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: విద్యార్థి ఆత్మహత్యకు కారకులైన కాలేజీ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌ను వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులు, రాంనగర్ వాసులు మృతదేహంతో నిరసనకు దిగారు. ర్యాలీగా బయల్దేరిన వారు బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై బైఠాయించారు. శవంతో ఆందోళన చేపట్టారు. రెహాన్ చనిపోవడానికి కారకులైన ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌ను వెంటనే అరెస్టు చేయాలని, యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. తమకు న్యాయం చేయాలంటే నినాదాలు చేశారు. దీంతో బస్టాండ్ సెంటర్ మొత్తం మారుమోగింది. అనంతరం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ అక్కడికి చేరుకొని మాట్లాడారు. రేహాన్ ఆత్మహత్యకు కారకులైన ఎంతటి వారినైనా వదిలేని లేదని, వారిపై



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, యాజమాన్యంతో మాట్లాడి మీకు తగు న్యాయం చేసానతమని హామీ ఇచ్చారు. దీంతో వారు

# చెరువులో దూకి విద్యార్థి ఆత్మహత్య



**- ప్రిన్సిపాల్ వేధింపులే కారణమా.?**

చుంచుపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని చింతలచెరువులో దూకి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన బందువులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మండలంలోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోని రాంనగర్‌కు చెందిన ఎండీ రెహాన్ (19) కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. గత రెండు రోజుల క్రితం కాలేజీకి సెల్‌ఫోన్ తీసుకొని వెళ్లగా అది గమనించిన కాలేజీ ప్రిన్సిపాల్ ఆ విద్యార్థిని మందలించి



తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయాన్ని వివరించారు. తండ్రి ఇంకొకసారి ఇలా జరగదని ప్రిన్సిపాల్‌ని వేడుకున్నాడు. ఇదిలా ఉండగా ఆ రోజు నుంచి విద్యార్థి రెహాన్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా ఆదివారం చెరువుకట్టపై స్థానికులు అటు వైపు నడుచుకుంటూ వెళ్తుండగా చెరువులో మృతదేహం తేలి ఉండటాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో శవాన్ని బయటికి తీయగా అది రెహాన్‌గా స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని వెంటనే తండ్రికి, మామకి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇదిలా ఉండగా కాలేజీ ప్రిన్సిపాల్ వేదించడం వల్లనే రెహాన్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వం దవాఖానకు తరలించారు.

# గద్దర్, జయశంకర్ సార్‌కు ఘన నివాళి

కార్పొరేషన్ ప్రభాతవార్త: ప్రజాకవి గద్దర్ మరణించడంతో యావత్ ప్రజాగళం మూగబోయినట్లైందని బిసి, ఎస్సీ, ఎస్‌టి. మైనార్టి, ప్రజాసంఘాల ఉమ్మడి ఖమన్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అన్నారు. ఆదివారం గద్దర్ మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి సంఘ కార్యాలయంలోన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో చేరి ప్రజా సమస్యల పోరాటాలకై ఉద్యోగాన్ని ఒదిలి ఉద్యమబాట పట్టాడన్నారు. గద్దర్ మృతి యావత్ దళిత సమాజానికి, అనగారిణ వర్గాలకు తీరని లోటన్నారు. ఎందరో నిరుపేదలకు దిక్సుచిగా సేవలను అందించారన్నారు. ఎన్నో నిర్భందాలకు, ఆటుపోట్లకు ఎదురొడ్డి పోరాడిన వ్యక్తి గద్దరని అని కొనియాడారు. తన ఆట



పాటలో అద్భుతమైన చైత్యనాన్ని యియావత్ ప్రజానీకానికి ఒక దిక్సూచీగా నిలిచాడన్నారు. దళితులపై జరుగుతున్న కులనిర్మూలన, హత్యలు, అత్యాచారాలను అరికట్టడంలో అనేక మందికి బాసటగా నిలిచాడన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన గళంతో రాష్ట్ర ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించి తన వంతు కృషిచేశాడన్నారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ బౌతిక కాయాన్ని ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించి ఆయన కుటుంబానికి అన్నివిదాల అండగా ఉంటాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రయ్య, బాసాటి హనుమంతరావు, బచ్చల పద్మాచారి, షేక్ మస్తాన్, పల్లెపు సోమరాజ్, జి.శ్రీనివాస్,దాసరి శ్రీనివాస్. గాయకులు వెంకన్న, డాక్టర్ శ్రీనివాస్, ఎస్‌కె సైదా తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ జాతిరత్నం ఆచార్య జయశంకర్**

గత ఆరు దశాబ్ధాల తెలంగాణ ఉద్యమ చుక్కాని జాతిర్నతం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని బిసి, ఎస్సీ, ఎస్‌టి. మైనార్టి, ప్రజాసంఘాల ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అన్నారు. అన్నారు. ఆదివారం ఆయన జయంతి సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు



అర్పించారు. తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా స్వరాష్ట్ర సాధన కోసం నాలుగు తరాల నేతలతో కలసి నడిచి తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని జయశంకర్ అని కొనియాడారు. ఆంధ్రవలసవాదులు ఎన్ని కుట్రులు, కుతంత్రాలు పన్నినా ఎత్తిన జెండాను ఏ రోజు దించలేదని తెలంగాణ ద్యాసగా కడదాకా ఉద్యమాన్ని నడిపి స్వరాష్ట్ర సాధనకై తన చివరి శ్వాస వరకు పోరాడి ప్రజల గుండెల్లో చిరస్మరణీయునిగా నిలిచారన్నారు. సార్ తొలి దశ, మలిదశ ఉద్యమంలో చాలా క్రియా శీలకంగా పనిచేశారన్నారు. సామాజిక తెలంగాణా కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సామాజిక తెలంగాణా సాధించినప్పుడే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్య క్రమంలో బచ్చల పద్మాచారి, షేక్ మస్తాన్, పల్లెపు సోమరాజ్, జి.శ్రీనివాస్,దాసరి శ్రీనివాస్. గాయకులు వెంకన్న, కామా ప్రభాకర్,ఐ నరసింహారావు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన నరసింహారావు మృతి

మణుగూరు క్రైమ్,ఆగస్టు 06 ప్రభాతవార్త:





ఇటీవల మణుగూరు సాయిమమత హాస్పిటల్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన చికెన్ వ్యాపారి పాతూరి నరసింహారావు ఆదివారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మణుగూరు మున్సిపాలిటీకి చెందిన పాతూరి నరసింహారావు చికెన్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 2వ తేదిన రాత్రి 8-30 గంటల సమయంలో తన ద్విచ క్ర వాహనంపై పూలమార్కెట్ ఏరియా నుండి వస్తుండగా పెట్రోల్ బంక్ సమీపంలో మరోక ద్విచక్ర వాహనం ఢీ కొడ్డింది. దీంతో వెంటనే అతనిని భద్రాచలం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నరసింహారావు ఆదివారం మృతి చెందాడు.

### నిషేధిత గంజాయి పట్టివేత



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్దన్ రెడ్డి, ఏసీ గణేష్ ఆదేశానుసారం ఏఈఎస్ తిరుపతి సూచనలతో, ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేశ్వర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం టీం ఆధ్వర్యంలో భద్రాచలంలోని డిగ్రీ కళాశాల, ఎక్సైజ్ చెక్‌పోస్ట్, బస్టాండ్ వద్ద వాహన తనిఖీలు చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన గుంజి గోపికృష్ణ, చుండి జాషువా, వల్లపనేని రాజేష్ అనే వ్యక్తుల వద్ద నుండి 6.8 కేజీల ఎండు గంజాయిని, టీవీఎస్ యాక్సెస్‌ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అధికారులు అతనిని విచారించగా స్కూటీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు నుండి విజయవాడకు ఎండు గంజాయిని తీసుకెళ్లి అక్కడ చిన్న చిన్న పొట్లాలు కట్టి విక్రయిస్తానని అధికారులకు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని అని అధికారులు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ ముబాషీర్ అహమ్మద్, హెడ్‌కానిస్టేబుల్‌లు కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుదీర్, హరీష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




## 300ల మందికి అన్నదానం



చర్ల, ప్రభాతవార్త :
మీ కోసం మేమున్నాం టీం చర్ల ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం 90వ వారం కార్యక్రమంలో భాగంగా బొజ్జ రామలక్ష్మణరావు జ్ఞాపకార్థంగా పత్రికా రిపోర్టర్ రూ.4వేలు వితరణతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీ కోసం మేమున్నాం టీం సభ్యులు మాట్లాడుతూ .. అదేవిధంగా ప్రజలందరూ కూడా ముందుకొచ్చి తమ తమ శుభకార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకుంటున్నారని, ఇదే విధమైన సంస్కృతితో ముందుకెలితే సంతకు వచ్చిన ఒక్కరు కూడా ఆకలితో బాధపడరని, ప్రతి ఒక్క అన్నదాతకు శతకోటి వందనాలు అని చైర్మన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ రాధికరాణి, పరిటాల రమణ, దొడ్డ ప్రభుదాస్, జవ్వాది మురళీకృష్ణ, దొడ్డి రమణారావు, మర్ల ప్రసాద్, దొడ్డి సూరిబాబు, ధనుకొండ చిన్నారి, గుదే సాయి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహం నడుమ స్నేహితుల దినోత్సవం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నలుగురు చిన్ననాటి స్నేహితులు నరేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, హిమగిరి, శ్రీహరిరెడ్డిలు స్నేహితుల దినోత్సవం రోజున శ్రీదాసాంజనేయ స్వామి వారి గుడి వద్ద కలుసుకుని ఫ్రెండ్ షిప్ బ్యాండేజీలను ఒకరికొకరు కట్టుకుంటూ స్వీట్లు తినిపించుకున్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఫ్రెండ్ షిప్‌డే రోజున ఈ నలుగురు స్నేహితులు కలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడుపుతుంటారు. అలాగే ఈ నలుగురు గ్రామంలో జరిగే పలు సంఘ సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటారు.

## ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
గద్దర్ అకాల మృతి పట్ల దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ సాంస్కృతిక కళాకారుల ప్రచార కార్యదర్శి కళాకారులు పిలకా నాగేందర్‌రెడ్డి సంతాపాన్ని తెలిపారు. లక్ష్మీనగరంలోని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ గద్దర్ మృతిపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గద్దర్ కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య జిల్లా సంయుక్త కార్యదర్శి కొమురం దామోదర్‌రావు గద్దర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తన ఆట పాటలతో జనాలను ఉర్రూతలూగించే గొప్ప ప్రజా కళాకారుడని కొనియాడారు. గద్దర్ కుటుంబానికి ఆయన సానుభూతిని సంతాపాన్ని ప్రకటించారు.

# కల్లూరుగూడెంలో గడపగడపకు కాంగ్రెస్





సత్తుపల్లి, ఆగస్టు 06, (ప్రభాతవార్త):
ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని, నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కొండూరు సుధాకర్‌లు ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ నాయకుల రాహుల్ గాంధీ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రవేశ పెట్టిన మాన్ ఫెస్టోలో ప్రజలకు అమలు చేస్తానని చెప్పిన పథకాల యొక్క కరపత్రాలను గడపగడపకు అందించారు. రానున్న కాలంలో రాష్ట్రంలో ప్రజలకు మార్పు కోరుకుంటున్నారని, ప్రజలకు కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలికేందుకు సిద్ధమవుతున్నారని, కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప
నేడు గ్రామాలలో జరిగిన అభివృద్ధి శూన్యమని చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కొండూరు సుధాకర్‌లు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులకు ఒకే దఫాలో రూ. 2లక్షలు రుణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు, 24 గంటలు ఉచిత విద్యుత్, రూ. 500 గ్యాస్ బండ తదితర పథకాలను అందించనున్నట్లు వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి వెంకట నర్సా రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, మదంపాటి రవీంధర్‌రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, బండి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పిటీసీ బాషా నాయక్, కొండపల్లి వెంకటరెడ్డి, రంగారెడ్డి, వంటి బాబు, రాజబాబు, కారుమంచి ప్రసాద్ తదితరులున్నారు.

**డా: ప్రసాద్‌ను కలిసిన కొండూరు :**
సత్తుపల్లి పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా. ఇమ్మడి ప్రసాద్ హాస్పిటల్‌లో డా. ప్రసాద్‌ను మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు కొండూరు సుధాకర్ మరియు రత్నకుమార్‌లు మర్యాధ పూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో తాను పోటీ చేస్తున్నానని తనకు మీరు పూర్తి మద్దతు అందించాలని ఉద్యోగ బాధ్యతల నుండి తప్పుకొని ప్రజా సేవకు వచ్చానని మీ ఆశీర్వచనాలు ఉండాలని డా. ప్రసాద్‌ను కొండూరు కోరారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి గణేష్, కౌన్సిలర్‌లు మందపాటి జ్యోతి రవీంధర్‌రెడ్డి, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి, మానస నాని, కొత్తూరు కోటేశ్వరరావు, ధరావత్ నాగరాజు, దొడ్డా అమ్ములు, విజయ్ తదితరులు ఉన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ మృతి

## సత్తుపల్లితో గద్దర్‌కు అనుబంధం



సత్తుపల్లి, ఆగస్టు 06,(ప్రభాతవార్త):
ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధ నౌక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు తన పాట ద్వారా ప్రజలను ఉర్రూతలూగించి చైతన్యవంతుల్ని చేసిన ప్రజా గాయకుడు గద్దర్ గత కొద్ది రోజులుగా హైదరాబాదులోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆదివారం హస్తమించారు. గద్దర్ అకాల మృతి తెలంగాణా రాష్ట్రానికే తీరని లోటని ఇలాంటి గాయకుడు, విప్లవకారుడు భవిష్యత్‌లో కూడా చూడలేమని పలు పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంధ సంస్థలకు చెందిన వారు పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణంలోని సిద్దారంలో రోడ్డులోగల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్‌లు మందపాటి జ్యోతి రవీధర్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డిలు గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గద్దర్ మృతి తెలంగాణ రాష్ట్రానికే తీరని లోటని ఈ సందర్భంగా కొండూరు సుధాకర్ అన్నారు.

గద్దర్‌తో సత్తుపల్లికి అనుబంధం :
ప్రజా గాయకుడు గద్దర్ అకాల మృతి ఎందరినో కలిచివేసిందని, తెలంగాణ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షులు, స్వచ్ఛంధ సంస్థల సమన్వయకర్త చిత్తులూరి ప్రసాద్, సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కర్‌రావులు అన్నారు. ఆదివారం గద్దర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ఆనాడు జేఏసీ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన సభకు గద్దర్ హాజరై ప్రసంగించి ప్రజలను ఆట పాటలతో చైతన్యవంతులను చేశారని సత్తుపల్లి ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని వారు అన్నారు. ఆనాడు ఆయన పాడినటువంటి పాట " పొడుస్తున్న పొద్దు మీద … నడుస్తున్న గానమా వీర తెలంగాణమా " అ ంటూ తెలంగాణ ఉద్యమాన్ని ఆయన పాటలతో ప్రజలను ఉర్రూతలూగించి నాలుగు కోట్ల ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నత శక్తి కామ్రెడ్ గద్దర్ అని ఆయన మృతి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా గద్దర్ కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మృతదేహంతో ఆందోళన

-రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తికి నష్టపరిహారం అందించాలి
-చిన్నఆర్లగూడెం గ్రామస్తులు నిలదీత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెంమండల పరిధిలోని చిన్న ఆర్లగూడెం గ్రామానికి చెందిన కొర్సా వెంకటేష్ (40) అనే వ్యక్తి శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడిక్కడే మృతిచెందాడు. రోడ్డు ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ యజమాని మృతుని కుటుంబానికి నష్టపరిహారం



చెల్లించాలంటూ చిన్న ఆర్లగూడెం గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఆదివారం ఆందోళన చేపట్టారు. మృతుడు కొర్సా వెంకటేష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా కుటుంబసభ్యులను అప్పగించేందుకు వెళ్తుండగా



ములకపాడు క్రాస్ రోడ్డు వద్ద అంబులెన్స్‌ను ఆపి గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. దీంతో దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ ఆందోళన చేస్తున్న ప్రదేశం వద్దకు వచ్చి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఆందోళన విరమించాలని ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేశామని, వారికి నచ్చచెప్పి ఆందోళనను విరమింపజేశారు. దీంతో మృతదేహాన్ని చిన్నఆర్లగూడెం తలరించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేత



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:
సరస్వతి శిశుమందిర్‌లో శ్రీకృష్ణదేవరాయ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల చదువు నిమిత్తం ట్రస్ట్ సభ్యులు నక్కా ప్రసాద్ తల్లిదండ్రులు నక్క రామారావు, నరసింహారత్నంల జ్ఞాపకార్థంగా సుమారు రూ.30వేలు విలువ గల నోట్ పుస్తకాలను ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, సోమరౌతు శ్రీనివాస్, తాళ్లపూడి రాముల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ శిశు మందిర్ స్కూల్ ద్వారా సరస్వతి సభ్య సమాజంలో సభ్యత నేర్చుకొని చదువు ద్వారా ఉన్నత విలువలను ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సరస్వతి శిశు మందిర్‌కి మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఈ పిల్లలు ఉన్నత చదువులకు సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, సంఘ సేవకులు, స్కూల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్, ఫ్రూట్స్, మిఠాయిలు పంచడం జరిగింది.

# కలగా మారిన 'లెదర్‌పార్క్' ఏర్పాటు

**- 'లిడ్‌క్యాప్'తో 150 కుటుంబాలకు ఉపాధి ఆసరా- 22ఏళ్ళుగా ఆశలపల్లకిలో దళిత పేదకుటుంబాలు**

*దళితుల అభ్యున్నతి దిశగా ప్రభుత్వాలు చేస్తున్న హామీలు ఇస్తున్న నిధులు ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్న చందంగా వారి జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకురాకపోవడం పరిపాటిగా మారాయి. ఏళ్ళ క్రితం నుండి వారి జీవనవృత్తిగా ఉన్న చర్మకారవృత్తి ద్వారా ఉపాధికల్పించేందుకు నాటి ప్రభుత్వం'లిడ్‌క్యాప్' ద్వారా ప్రణాళికలు చేసి అమలుకు పునాదులు వేసిన నాటి ప్రభుత్వాలు మారాయి..రాష్ట్రమే విభజనతో స్వరాష్ట్రం ఏర్పడినా ఆ ఉపాధికల కలగానే మిగిలిపోయింది. దళితుల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధిలేని దిశగా వ్యవహరిస్తున్న పరిస్థితులు ఎప్పటికైనా మారకుండాపోతాయా అన్న ఆశ సిఎం కెసిఆర్ ఇటీవలి ప్రకటించిన 'దళితబంధు'తో చిగురింపచేసింది. నిరుపేదలైన సుమారు 150కి పైగా కుటుంబాలకు ఆసరాగా, యువతకు ఉపాధిని కల్పించే'లెదర్‌పార్క్' నిర్మాణం చేపట్టాలన్న కోరిక మరోమారు దళిత యువతనుండి వెలువెత్తుతోంది..*

మధిర,ఆగస్టు6(ప్రభాతవార్త) అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లోనే మారుమూల ప్రాంతంగా ఉన్నా, తనదైన గుర్తింపుతో మధిర ప్రాంతం నైజాం పోరులో తెలంగాణ తొలి,మలివిడత ఉద్యమపోరులో చరిత్రపుటల్లో స్థానాన్ని నిలుపుకున్నది. జనాభా ఓటు బ్యాంకు పరంగా దళిత సామాజికవర్గం ఎక్కువగా ఉన్న ఈప్రాంతంలో ప్రజల జీవనాధారం వ్యవసాయమే. ఈక్రమంలో కళలు,కళాకారులతో పాటు చేతివృత్తులైన చేనేతలు,చర్మకారులు, తివాచీల తయారీ నైపుణ్యత కలిగిన కుటుంబాలెన్నో. వీరిలో ప్రధానంగా అల్పాదాయవర్గాలుగా, నిరుపేదలుగా ఉన్న చర్మకారులకు జీవనోపాధిని కల్పించేందుకు గాను ఆం ధ్ర,తెలంగాణ ప్రాంతాల సరిహద్దుగా ఉన్న మధిరలో లెదర్‌పార్క్‌ను నిర్మించేందుకు గాను 2002లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం




మండల పరిధిలోని మడుపల్లి గ్రామంలో ఉన్న సర్వేనెం.701లో సుమారు 26 ఎకరాలను భూమిని కేటాయించింది. చెప్పుల తయారీతో పాటు చర్మసంబంధింతంగా తయారయ్యే బ్యాగులు, ఇతర వస్తువులను ఇక్కడ తయారు చేసేందుకు గాను ప్రత్యేక నిధులను విడుదల చేసింది. ఈక్రమంలో నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన ఆసక్తికలిగిన వారికి 2003లో ఆరునెలల పాటు శిక్షణను కూడా ఇవ్వడం జరిగింది. ఈదిశలో అంబేద్కర్ లెదర్ ప్రొడక్ట్ ఇండస్ట్రీయల్ కో-ఆపరేటివ్‌సొసైటీని ఏర్పాటు చేసుకున్న వీరు ప్రభుత్వం మంజూరు చేసిన పార్కు నిర్మాణం పై ఎదురుచూపులు చూడడం వారి వంతైంది. కారణాలేవైనా నాటి ప్రభుత్వ హాయాంలో మరుగున పడిన ఈఅంశం ఆతరువాత రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో, రెండోవిడత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ప్రభుత్వం కాలంలో తెలంగాణ ఉద్యమపోరాటాల కారణంగా కార్యరూపం దాల్చలేదు. ఆపదేళ్ళ కాంగ్రెస్ పాలనలో దళితుల సంక్షేమానికి తీసుకువచ్చిన ఎస్సీ సబ్‌ప్లాన్ కూడా వారి జీవనభృతిని కల్పించే ఈలెదర్‌పార్క్ దిశగా పాలకులను ఆలోచింపచేయలేదు. స్వరాష్ట్రం ఏర్పడిన తరువాతైనా తమ ఆశలు నెరవేరుతాయన్న క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళిన క్రమంలో లిడ్‌క్యాప్ ద్వారా నిధుల మంజూరుకు మరోమారు సానుకూలత లభించింది. సంబంధింత శాఖకు చెందిన అధికారులు మడుపల్లిలోని భూమిని సందర్శించి రూ.10కోట్లు నిధులు మంజూరు చేయాలని తద్వారా పార్క్ నిర్మాణం చేపట్టవచ్చునిప్రభుత్వానికి నివేదించడం జరిగింది. ఆనివేదికలు ఆమోదం పొందుతాయి, లెదర్‌పార్క్‌నిర్మాణం జరిగిపోతుందన్న వీరి ఎదిరిచూపులు ఎండమావులుగానే మారింది. పలు సందర్భాల్లో తమకు ఇచ్చిన హామీలో భాగంగా లెదర్‌పార్క్ నిర్మాణం చేపట్టాలని సొసైటీ సభ్యులు దీక్షలు చేయడం, నిరసనలు చేయడం, వీటి దీక్షలను విరమింపచేసే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలు హామీలు ఇవ్వడం ఆతరువాత పరిస్థితి ఎప్పటిలాగే మారడం జరుగుతూనే ఉంది.

**అన్యాక్రాంతం అవుతున్న భూమి :** నెరవేరని ప్రభుత్వ హామీకి నిలువెత్తు సాక్షంగా మారిన మధిర లెదర్‌పార్క్‌కు కేటాయించిన భూమి అన్యాక్రాంతం అవుతుందన్న విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన కేటాయింపుపై నేటికి ప్రభుత్వాలు స్పందించపోవడంతో సదరు ప్రభుత్వభూమిలో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు సాగుచేసుకుంటున్నారు. లిడ్‌క్యాప్ కింద ప్రభుత్వం కేటాయించిన భూమిలో పలు ఎకరాలు అసైన్‌మెంట్ కింద పట్టాలు జారీచేయడం జరిగిందన్న విషయమై ఇటీవలి సొసైటీ సభ్యులు ఫిర్యాదుచేయడంతో కమీషన్ పరిధిలోని అధికారులు స్థలాలను పరిశీలించారు. అయితే స్పష్టమైన నివేదికలు అందించకపోవడం కొసమెరుపు.

**'దళితబంధు'పై యువత ఆశలు :** రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన దళితబంధు పథకం అమలు ఉద్దేశ్యం దళితకుటుంబాల్లో సాధికారత సాధించడమే కావడంతో, ఈపథకం సుమారు 150 కుటుంబాలకు పరోక్షంగా మరో వంద కుటుంబాలకు జీవనభృతిని కల్పించే మధిర లెదర్‌పార్క్ ఏర్పాటుకు మార్గం సుగమమౌతుందన్న ఆశ ఎస్సీసామాజికవర్గాల్లో చిగురించింది. దళిత పేదకుటుంబాలకు స్వయం ఉపాధి దిశగా ఆర్థిక స్వావలంభన చేకూర్చేచర్యలకు ప్రభుత్వం ఆలోచన చేస్తే ఇంతకంటే మేలు మరొకటి ఉండదనేది సుస్పష్టం.ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న మధిరలో సామాజికవర్గానికి వరంగా మారడమే కాకుండా ఉపాధి ద్వారా కుటుంబాల్లో వెలుగులు నింపేదిగా ఉన్న ఈఅంశంపై ముఖ్యమంత్రి దృష్టిసారించాలని యువత కోరుకుంటోంది.

# ఉద్యమకారుడు 'బొమ్మెర'కు సీటిస్తే ప్రచారం చేస్తా

## -మాదిగలకు టిక్కెటిచ్చే పార్టీకే మా ఓట్లు-మాలలకు మరోమారు సీటిస్తే ప్రచారం చేయవద్దు

## ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందాకృష్ణమాదిగ

మధిర ఆగస్టు6(ప్రభాతవార్త) రానున్న ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఓటుబ్యాంకు కలిగిన మాదిగలకు సీటివ్వాలని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందాకృష్ణమాదిగ సిఎం కెసిఆర్‌ను కోరారు. శనివారం రాత్రి మధిర మండల పరిధిలోని దెందుకూరులోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో మాదిగరిజర్వేషన్ పోరాటసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సభావేదిక వద్దకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మెరరామ్మూర్తి మందాకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసారు. మధిర నియోజకవర్గం మాదిగజాతి బలంగా ఉన్న ప్రాంతంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు రాజకీయపార్టీలు ఏవైనా మాదిగలకు అవకాశం కల్పించకపోవడం ఈజాతిపట్ల వారు తొలి నుండి చూపుతున్న వివక్షకు నిదర్శనమన్నారు. తెలంగాణ



ఉద్యమంలో తొలినుండి ఉద్యమనాయకునిగా ఉన్న నేటి సిఎం కెసిఆర్‌తో పాటు సిద్ధాంతకర్త ప్రొ.జయశంకర్‌లతో కలిసి టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యునిగా కొనసాగిన బొమ్మెరరామ్మూర్తికి అధికారపార్టీలో సముచిత గౌరవం దక్కకపోవడంపై తీవ్రంగా స్పందించారు. ఈవిడత మాదిగ జాతికి సీటును కేటాయించాలని, ఉద్యమకారునిగా, విద్యావంతునిగా అన్ని అర్హతలతో పాటు మధిర నియోజకవర్గంలో 15ఏళ్ళుగా పనిచేస్తున్న బొమ్మెరరామ్మూర్తికి సిఎం కెసిఆర్ టిక్కెట్‌ను ఇస్తే రాష్ట్రంలో నెలకొన్న రాజకీయపరిస్థితులను పక్కన పెట్టి మధిర నియోజకవర్గంలో అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం చేస్తానని పేర్కొన్నారు. రామ్మూర్తికి మాదిగలంతా అండగా ఉంటామన్నారు. అదే క్రమంలో ఎప్పటిలాగే మాలలకు సీటిస్తే నియోజకవర్గంలో ప్రచారం చేయవద్దని బొమ్మెర రామ్మూర్తిని కోరిన మందాకృష్ణ, మాదిగలకు సీటిచ్చే ఏపార్టీ అభ్యర్థికైనా తామంతా ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల సన్నాహకంలో భాగంగా జరిగిన ఈసభలో తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలకు సంబంధించి వ్యూహాత్మక అంశాలను వెల్లడించిన ఆయన ఈక్రమంలో శ్రేణులకు దిశానిర్దేశనం చేసారు. ఈసభలో జిల్లా బాధ్యులు కూరపాటిసునీల్,కనకపూడిశ్రీను,కూరపాటిప్రభాకర్‌లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.




### దళితబంధుపై అవగాహనా సదస్సువిజయవంతం



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 6 మండలంలోని చొప్పకట్లపాలెం దళిత వాడలో దళితబంధుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గద్దల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున్, మాజీ జడ్పిటీసీ బానోతు కొండ మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన ఈ పథకం దళితబంధు అని అన్నారు. ఈ పథకం ద్వారా దళితుల తలరాతలు మారిపోతాయని, వారిలో ఆర్థిక పరిపుష్టి పెరిగిందని కొనియాడారు. దళితులందరూ వచ్చే ఎన్నికల్లో కేసిఆర్‌కి అండగా ఉండి కమల్‌రాజును ఎంఎల్‌గా గెలిపించాలని కోరారు. దేశంలో ఈ పథకం ఎక్కడా లేదని, దళితబంధు తెచ్చి కేసీఆర్ అంబేద్కర్ వారసుడనిపించుకన్నారని కొనియాడారు. ఈ సమావేశంలో చొప్పకట్లపాలెం బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి కొనకంచి నాగరాజు, మండల నాయకులు వడ్డే నరేష్, బాలబోయిన కోటేశ్వరరావు, చిరునోముల, చొప్పకట్లపాలెం ఎంపిటీసీ కోటపర్తి హైమవతి, రైతుబంధు అధ్యక్షులు కోటపర్తి రామరావు, మాగి సత్యం, బోనకల్ మండల ప్రజా గొంతుక రిపోర్టర్ మాగి ముఖేష్, దారెల్లి కిశోర్, దారెల్లి వెంకటేశ్వర్లు, కస్తాల వెంకటేశ్వర్లు, దారెల్లి రవి, పొడపాటి జాను, కొటపర్తి సురేష్, కోటపర్తి వేణు, రాయల వీరభద్రం, నోముల దిల్లు, కోటపర్తి సుధాకర్, కుక్కల శ్యామ్, దారెల్లి మురళీ, కోటపర్తి నాగేష్, తుంగ రోశయ్య, దారెల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### మలిదశ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 6 తెలంగాణ మలిదశ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను పాలకులు అమలు చేయాలని సహచార్యులు వై.అమరయ్య అన్నారు. ని కలకోటలో ఆదివారం జయశంకర్ జయంతి లోమాట్లాడుతూ నిధులు, నీళ్లు, నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని,, ఇటువంటి తెలంగాణను ప్రొఫెసర్ జయశంకర్ ఆశించలేదన్నారు. ఎన్నికల సమయంలోనే సంక్షేమ పథకాలు ప్రకటించి ప్రజల ఓట్లను రాబట్టి అధికారాన్ని చేజిక్కించుకునే ఆలోచనలో మార్పు రావాలన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలను నెరవేర్చిన నాడే ఆయనకు నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సాల్మన్, ఏసు, రాజేశ్, పాల్గొన్నారు.

### గుండెపోటుతో మహిళ మృతి

అశ్వాపురం,ఆగస్టు06,(ప్రభాతవార్త). గుండెపోటుతో మహిళ మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి మల్లెలమడుగులో చోటు చేసుకుంది.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బద్ది రాజమ్మ(50)మూడురోజుల క్రితం జ్వరం సోకడంతో భద్రాచలం వెళ్ళి హాస్పిటల్‌లో పరీక్షలు చేపించుకొని మందులు వాడు తోంది.జ్వరంతో నీరసంగావున్న ఆమె బాత్‌రూమ్‌కు వెళ్ళి జారిపడటంతో తలకు బలమైన గాయమైంది.భద్రాచలం వైద్యులు మెరుగైన చికిత్సకు ఖమ్మం వెళ్ళాలని సూచించగా,ఖమ్మం వైద్యులు చిన్నమెదడులో రక్తం గడ్డ కట్టిందని ఆపరేషన్ అనివార్యమని తెలిపారు.అదేసమయంలో గుండెపోటు రావడంతో మృతిచెందిందన్నారు.శనివారం రాత్రి మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్టులు పంపిణీ

కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



స్థానిక ఏజీఎస్ స్మైల్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ కవిత ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఆదివారం స్పోర్ట్స్ టీషర్టులను అందజేశారు. కోచ్ సత్యబాబు, శ్రీనివాస్‌ల వద్ద శిక్షణ పొందుతున్న బాక్సింగ్ విద్యార్థులకు వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ క్లబ్ మెంబర్లు మురళి, వెంకట్, సురేష్, జీవన్, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## తపాలాశాఖ ద్వారా జాతీయ జెండాల విక్రయాలు

కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా భారత ప్రభుత్వం భారత తపాలా శాఖ ద్వారా జాతీయ జెండాలను ప్రతీ పోస్టాఫీస్‌లో విక్రయిస్తున్నట్లు ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బానోత్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం డివిజన్ పరిధిలోని అన్ని పోస్టాఫీస్‌లలో కేవలం రూ. 25 చెల్లించి జాతీయ జెండాలను ఈనెల 12వ తేదీ వరకు బుక్ చేసుకోవచ్చని అన్నారు. అదే విధంగా వెబ్‌సైట్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుక్ చేసుకున్న వారికి జాతీయ జెండాలు పోస్టుమ్యాన్ ద్వారా వారి చిరునామాకు అందజేయబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## బట్టలు ఉచితకే పనిని రజక వృత్తిదారులకు మాత్రమే కేటాయించాలి

చుంచుపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



ప్రభుత్వ రంగ సంస్థల్లో బట్టలు ఉచికే పని రజక వృత్తిదారులకు మాత్రమే కేటాయించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి చిటికెన ముసలయ్య డిమాండ్ చేశారు. రుద్రంపూర్ రజక వృత్తిదారుల సంఘం జనరల్ బాడీ కంచర్ల శ్రీనివాస్‌శేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం జీవో నంబర్ 102 విడుదల చేస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, రెసిడెన్షియల్ గురుకుల స్కూళ్లు, పోలీస్ శాఖలు, అతిథి గృహాలు, దేవాదాయ, ఆస్పత్రులు, ప్రస్తుతం పెట్టుబడిదారులకు కాంట్రాక్టు ఇస్తున్నటువంటి దానిని రద్దు చేస్తూ వృత్తి పని కాంట్రాక్టును తిరిగి రజక వృత్తిదారుల సొసైటీలకే ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అనేక సంవత్సరాలుగా తెలంగాణ రజక సంఘం చేసిన పోరాటాల ఫలితమేనని అన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు, సారయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంలకు ధన్యవాదాలు తెలిపారు.

## గోపాలమిత్రల ఆత్మీయ సమ్మేళనం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:




పశుగణాభివృద్ధి సంస్థ గోపాలమిత్రుల ఆత్మీయ సమావేశం మార్కెట్ యార్డు లో జిల్లా అధ్యక్షుడు వాకా రాజారావు అధ్యక్షతన జరిగింది. బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. గోపాలమిత్రుల సమస్యల గురించి బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ సీఎంకేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సమావేశంలో సమస్యలపై చర్చించి జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, ప్రసాద్, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం జయశంకర్ జయంతిని పురస్కరించుకొని రుద్రంపూర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల గుండల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం చేసిన కృషిని ఆయన దృఢ సంకల్పాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదని, సొంత కుటుంబాన్ని కూడా నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మబ్రహ్మచారిగా మిగిలిపోయాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత జయశంకర్

కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ అని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగినసకల సమ్మె సందర్భంగా కొత్తగూడెం వచ్చిన ఆయనతో కంచర్ల చంద్రశేఖర్‌రావు పోరాటాల్లో పాల్గొన్నారు. జయశంకర్ సార్‌తో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. నాలుగు కోట్ల ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనే ఆయనకు మనమిచ్చే అసలైన నివాళి అని అన్నారు.

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా హరితహారం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



స్నేహితుల దినోత్సవం సందర్భంగా మహిళా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, బీఆర్ఎస్ నాయకురాలు చల్లా శంకుతల మొక్కలు నాటారు. 15 సంవత్సరాలుగా తమ స్నేహానికి గుర్తుగా మొక్కను నాటడం జరుగుతుందని, ఈసారి ప్రకృతి ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ చల్లా శకుంతల, తోట దేవీప్రసన్నలకు మొక్కలను బహుకరించారు. స్నేహానికి కుల మతాలతో పనిలేదు. వర్ణ వర్గాలతో పనిలేదని, వయస్సుతో ఆరతమ్యాలతో పనిలేదని, ఆస్తులు, అంతస్తులతో పనిలేదని, కల్మషం లేని స్నేహం దేనికి తీసిపోదు, అలాంటి స్నేహం దొరికిన వాళ్లు అదృష్టవంతులు, మొక్కలను నాటితే అవి పెరిగి ఎంతో మందికి నీడను స్వచ్ఛమైన గాలిని ఇస్తాయని అన్నారు.




## జయప్రదంగా ముగిసిన న్యాయవాదుల శిక్షణా కార్యశాల

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:




శని, ఆదివారాలు రెండు రోజుల పాటు నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు అపూర్వ స్పందన లభించింది. జిల్లాలోని వివిధ బార్ అసోసియేషన్ల నుంచి 200 మందికి పైగా న్యాయవాదులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో చీఫ్ డిఫెన్స్ లీగల్ కౌన్సిల్ పురుషోత్తంరావు మాట్లాడుతూ... శిక్షణ తరగతులు బోదించిన ఐఎల్‌పీఏ శిక్షకులకు అభినందనలు తెలిపారు. గద్దర్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సభలో లక్కినేని సత్యనారాయణ, భానుప్రియా, పాండురంగ విటల్, గుమస్తాల సంఘం నాయకులు కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు సన్మానం

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



గౌతంపూర్ పంఆచయతీ ఉత్తమ జాతీయ అవార్డు ఎంపికైన పంచాయతీ, సింగరేణి కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు సుమారు 40 మందికి సన్మానించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పారిశుధ్య కార్మికుల అదే విధంగా కొత్తగూడెం నియోజకవర్గంలోని గౌతంపూర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు పడుతున్న కష్టం గురించి కరోనా సమయంలో వాళ్లు చేసిన సేవలు అంతా ఇంతా కాదని అన్నారు. అటువంటి పారిశుధ్య కార్మికులు ఊళ్లలోని చెత్తను మొత్తం ఎత్తివేయడం జరుగుతుందని అన్నారు. అలాంటి వారిని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, గూడెల్లి యాకయ్య, ఆంజనేయులు, కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలను సాధించాలి

కోదాడ రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నేటి యువత కు ఆదర్శం కావాలని ఎంపిపి చింత కవిత రాధారెడ్డి అన్నారు. ఆదివారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా పట్టణంలోని మండల పరిషత్ కార్యా లయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు అని, తెలంగాణ రాష్ట్రం కోసం మేధావి వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప మహనీయ వ్యక్తి అని కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బొల్లం కళ్యాణ్, ఎంపిడివో విజయశ్రీ, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు

**పాల్వంచ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:**

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని పాల్వంచ మండలం రంగాపురం నుంచి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ప్రారంభించారు. ముందుగా పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్రానికి చేసింది శూన్యం అని, సామాన్య ప్రరజలకు పూట గడవటం గండంగా మారుతుంటే పాలకులకు మాత్రం పేపర్ లీకులు, లిక్కర్ స్కాంలలో మునిగిపోయారని యద్దేవ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ప్రజలు బొందలోపెట్టి కాంగ్రెస్‌కు పట్టం కట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, వెంకన్న గౌడ్, సోమయ్య, చారీ, జలీల్, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, దేవేందర్, మంజ్యా నాయక్, రామారావు, లోగాని మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్‌లో జయశంకర్ జయంతి ఉత్సవాలు

**పాల్వంచ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 89వ జయంతి ఉత్సవాలను కేటీపీఎష్ 5వ దశ ఎంసీఆర్ హాల్‌లో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆచార్య కొత్తపల్లి జయశంకర్ స్ఫూర్తితో కార్మికులు, ఇంజనీర్లు పనిచేసి సంస్థకు అలాగే రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, జయశంకర్ ఆజన్మాంతం తెలంగాణ ఆవిర్భావం కోసం శ్రమించిన వ్యక్తిగా కొనియాడటం జరిగింది. ఈ కార్యర్రకమంలో సీఈతో పాటు కేటీపీఎస్ ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పి.కృష్ణ, మోక్షవీర్, డీవై సీసీఏ రామారావు, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ రత్నారావు, వెల్ఫేర్ ఏడీఏ భాగం రాధాకృష్ణ, వివిధ



సంఘాల, అసోసియేషన్ల ప్రతినిధులు సమీర్, గొర్రె వేణుగోపాల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**ములకలపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో ములకలపల్లిలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నాలుగుకోట్ల ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ యోధుడు జయశంకర్‌సార్ అని కొనియాడారు. 1953 ఉద్యమం మొదలు సకలజనుల సమ్మె ద్వాకా తెలంగాణపై జరిగిన అన్యాయం, నష్టాలను రచనలు చేస్తూ ప్రజలకు వివరించిన ఉద్యమ బావుటా



జయశంకర్ అని, ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ పునికిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.

# గద్దర్ మృతి విప్లవోద్యమాలకు తీరనిలోటు

**ములకలపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

ప్రజాయుద్ధనౌక గద్దర్ మరణం విప్లవోద్యమాలకు తీరనిలోటని సీనియర్ జర్నలిస్టు ఎండి.ఉస్మాన్‌ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కాలికి గజ్జకట్టి తన ఆట, పాటలతో ఉద్యమించారని, తెలంగాణ సాయుధ పోరాటంలో గద్దర్‌ది ప్రముఖ పాత్ర అని, గద్దర్ తన కళలతో ప్రజలను చైతన్యపర్చుడానికి కృషిచేశారని, అనేక దశాబ్దాల పాటు యువతను ఉర్రూతలూగించారన్నారు. జానపద కళారూపాలకు విప్లవ సాహిత్యాన్ని జోడించి ప్రజాసంస్కృుతికి పట్టం కట్టిన గొప్ప కవి అని కొనియాడారు.



ఆయన మృతి విప్లవ సాహిత్య లోకానికి, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని నివాళులర్పించారు.

# గడప గడపకూ ఆదివాసీ నవోత్సవాలను జయప్రదం చేయండి

**ములకలపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గడపకూ ఘనంగా 9 రోజుల పాటు ఆదివాసీ ఉత్సవాలు ప్రతి గ్రామంలో జరుపుకోవాలని రాష్ట్ర కమిటీలో భాగంగా ఆదివాసీ సేన మండల ఉపాధ్యక్షుడు పర్సి క రమేష్ మండలంలో గుర్రాలకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు ప్రత్యేక గుర్తుగా ఆగస్టు 9 ఆదివాసీ దినోత్సవాన్ని ప్రతిఒక్కరూ తారతమ్యాలు లేకుండా సగౌరవంగా జెండాలు ఎగరేసి ఆదివాసీల అస్తిత్వాన్ని, ఉనికిని సంస్కతి, సంప్రదాయాలు కాపాడుతూ ఆత్మగౌరవంతో వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తాటి ఆదినారాయణ, వెంకటేష్,



మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సంతోష్ తెలిపిన కథనం ప్రకారం... మండలంలోని అవోక్‌నగర్ పంచాయతీకి చెందిన శంకర్ (40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి మద్యం సేవించే అలవాటు ఉంది. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మృతుడికి భార్య, పది రోజుల క్రితం పుట్టింటికి వెళ్లింది. ఒంటరిగా ఉన్న శంకర్ మనస్థాపంతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.




# తెలంగాణ రాష్ట్ర సాధకులు జయశంకర్ సార్: కొత్వాల

**పాల్వంచ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసి, విజయం సాధించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సిద్ధాంతకర్త అని అన్నారు. అధ్యాపకునిగా ఎంతో మంది మేధావులను తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్, బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్‌రెడ్డి, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, బర్ల వెంకటరమణ, సీఈవో లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడ్డి, లక్ష్మీ, శోభారాణిలు పాల్గొన్నారు.

# గద్దర్ ఆకస్మిక మృతికి గద్దల దిగ్భ్రాంతి

**పాల్వంచ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:**

ప్రజా గాయకుడు గద్దర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఆకస్మిక మరణించారని తెలియడం తమను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ తెలిపారు. ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. తన ఆటపాటలతో బహుజన, గిరిజన, దళిత, పేద ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులను చైతన్య పర్చి తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించే విధంగా ఉద్యమాలకు ఊపుతెచ్చిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి గద్దర్ అని అన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న కొత్వాల దంపతులు

**పాల్వంచ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:**



పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలోని పేరొందిన పెద్దమ్మతల్లి అమ్మవారిని శ్రావణమాసం ఆదివారం సందర్భంగా డీసీఎంఎస్ వైస్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి రాము, వనమా చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగినా.. ప్రాణాలు పోయినా.. పట్టింపేది ..?

**-ములకపాడు - కొత్తపల్లి నూతన రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాలు**
**-నూతన రోడ్డు నిర్మించి హెచ్చరిక బోర్డులను పెట్టకపోవడంలో పలు ప్రమాదాలు**
**-మహదేవపురం -కాటాయిగూడెం గ్రామాల మధ్య తాలిపేరు కాలువపై ఇరుకు బ్రిడ్జిపై పలు ప్రమాదాలు**
**-శనివారం తాలిపేరు బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి**
**-రోడ్డు ప్రమాదాలపై కథనాల ద్వారా ముందే హెచ్చరించిన ప్రభాత"వార్త"**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
అసలే నూతనంగా నిర్మించిన రహదారి .. గతంలో ఉన్న సింగిల్‌రోడ్డును డబుల్‌రోడ్డుగా నిర్మించడంతో వాహన దారులు ఆ రహదారిపై అతివేగంగా వెళ్తున్నారు. మూలమలుపులు, కల్వర్టులు ఉన్న ప్రాంతాల్లో ఆ నూతన రహదారిపై తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలపై గత జూన్ నెల 17వ తేదీన ప్రభాతవార్త పత్రికలో "కల్వర్టులా కైలాసానికి ద్వారంలా " అనే కథనం ప్రచురించి అధికారులు చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై, ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగు సూచనలు చేసింది. కానీ ఆ నూతనంగా నిర్మించిన రహదారిపై ఎటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఆ శాఖకు చెందిన అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం మండలం పరిధిలోని ములకపాడు నుండి కొత్తపల్లి వరకు ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో గత మూడు నెలల క్రితం నూతన డబుల్ రోడ్డును నిర్మించారు. సుమారు 20 కిలోమీటర్ల మేర రూ.20 కోట్ల నిధులతో నిర్మించిన ఈ రహదారి మూలమలుపుల వద్ద కల్వర్టుల వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి.



మహాదేవపురం - కాటాయిగూడెం గ్రామాల మధ్య ఉన్న తాలిపేరు కెనల్‌పై ఇరుకైన బ్రిడ్జి ఉంది. అదికారులు రోడ్డును వెడల్పు చేశారు కానీ ఆ బ్రిడ్జిను మాత్రం వెడల్పుగా నిర్మించకపోవడంతో పలు ప్రమాదాలకు కారణం అవుతుంది. శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్న ఆర్లగూడెం గ్రామానికి చెందిన కొర్సా వెంకటేష్ (40) అనే వ్యక్తి మృతిచెందాడు. కేవలం ఇరుకైన బ్రిడ్జి ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని అంచనా వేయలేక బ్రిడ్జిపైకి ద్విచక్రవాహనంతో వెళ్తూ ప్రవేశించగా ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. రహదారిని నిర్మించి నెలలు కావస్తున్నా హెచ్చరిక బోర్డులు కానీ, స్పీడ్ బ్రేకర్‌లు కానీ, లేకపోవడంతో అటు వైపు వెళ్తున్న వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమా దాల్లో క్షతగాత్రులైతే మరికొందరు మృత్యువాత పడుతున్నారు. ఏది ఏమైనా సంబంధిత శాఖ అధికారులు త్వరిత గతిన ములకపాడు, కొత్తపల్లి నూతన రహదారిపై మూలమలుపుల వద్ద కల్వర్ట్‌ల వద్ద హెచ్చరిక బోర్డులు నిర్మించాలని ములకపాడు క్రాస్ రోడ్డు భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిని కలిపే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్‌లను నిర్మించి ప్రమాదాలను నివారించాలని ఆ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.


కల్వర్టులా... కైలాసానికి ద్వారాలా...



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త:**
భద్రాచల పట్టణంలో గోల్డ్ స్మిత్ కాలనీలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు అనుగోజు నరసింహాచారి, గౌరవ అధ్యక్షులు రామోజు రాముడు ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య సంఘ అధ్యకులు నరసింహాచారి జయశంకర్ సేవలను గుర్తు చేశారు. అనంతరం ప్రముఖ కవి తాతోలు దుర్గాచారి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ సాధించినందుకు గాను, పద్మ శ్రీ అవార్డు గ్రహీత డా.నాంపల్లి మధుసూదన్‌రావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెందోట సత్యనారాయణ, బులియన్ మర్చంట్ జిల్లా నాయకుడు కడియం రామాచారి, బులియంట్ మర్చంట్ పట్టణ కార్యదర్శి బ్రహ్మానందం, ప్రముఖ హై కోర్టు న్యాయవాది పుసల కృష్ణమాచారి, కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు అనుగోలు మధుసూదనచారి, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, గౌరవ అధ్యక్షులు బొద్దోజు శ్రీను, విశ్వబ్రాహ్మణ, కార్పెంటర్స్ యూనియన్, బులియన్ మర్చంట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ, వైరల్ జ్వరాలతో ఇబ్బందిపడుతున్న వారిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు డెంగు వైరల్ జ్వరాలకు గురై పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 60 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామిర్శించి, మనోధైర్యానిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోంపల్లి గ్రామస్తులు గత ఒక నెల, 15 రోజులుగా డెంద్యూ, వైరల్ జ్వరాల బారినపడి అనేక ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ ఉన్నటువంటి వైద్య అధికారులకు గాని, పాలక పక్షా నాయకులు గాని, స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావుకి గాని సోంపల్లి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు కనిపించట్లేదా అని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రశ్నించారు. సోంపల్లి గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర సంతోష్‌కుమార్, డిసిసి మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఖాన్, పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటుబోయిన నాగేశ్వరరావు, పినపాక నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ, చాకలి బజార్‌లో ఇటీవల గోదా వరి వరదలకు నిరాశ్రా యులైన 42 పేద కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు ఆర్.కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ పంచాయతీ సర్పంచ్ సిరిపురపు స్వప్న చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.700 విలువ గల రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రిస్టిక్ లయన్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్, క్లబ్ సభ్యులు చేతుల మీదుగా బియ్యం, కిరాణా సరుకులు కిట్లు పంపిణీ అందించడం జరిగింది. అదేవిధంగా శ్రీరామ అవదుత ఆశ్రమంలో అన్నదానికి 25 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జీఎస్‌టీ కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ, సెక్రటరీ రేపాక ప్రసాదరావు, ఎండి.రంజాన్, కే.పాండురంగ చార్యులు, జి.రంగనాథ ఆచార్యులు, సీహెచ్.రంజిత్, బీఎస్పీ నాయకులు కే.వి.రమణ, సెక్రటరీ కే.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌డీపీవో కార్యాలయంలో జయశంకర్ జయంతి

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**
తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఎస్‌డీపీవో కార్యాలయంలో నిర్వహించారు. డీఎస్పీ రెహమాన్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు మురళి, రమాకాంత్‌లు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు ఆయుధం గద్దర్ ధిక్కార స్వరం



**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



**కొత్తగూడెం, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**
పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపైన, ప్రజా సమస్యలపైనా జరిగే ఉద్యమాలకు గద్దర్ స్వరం ఆయుధంగా మారిందని, అలాంటి గొంతుక మూగబోవడం ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ప్రజా కళాకారుడు, ప్రజా యుద్ధ నౌకగా ఖ్యాతిగడించిన గద్దర్ మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో గద్దర్ పాత్ర ప్రముఖమైందని, ఆయన ఆటాపాటా తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసిందని, సబ్బండ వర్గాలకు ప్రత్యేక ఉద్యమం వైపు నడిపించిందని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఐదు దశాబ్దాల పాటు తన స్వరాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశాడని, ఆయనపాటే తరం కళాకారులకు ఆదర్శమన్నారు. గద్దర్ మృతి పట్ల సీపీఐ జిల్లా కౌన్సిల్ పక్షాన సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

# ఆచార్య జయశంకర్ సేవలను రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్





**ఖమ్మం, ఆగస్టు 6, ప్రభాతవార్త ః**
ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆచార్య కె జయశంకర్ నిరంతర కృషిని, సేవలను తెలంగాణ రాష్ట్రం ఎప్పటికి మరచిపోదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. ఆదివారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఐడీవోసిలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య సయశంకర్ అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాంతం కష్టపడ్డారని తెలిపారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషి చేసిన మహానుభావుడని ఆమె తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో ముందుకు సాగాలన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు, సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనదని, తెలంగాణ చరిత్రలో ఎప్పటికి గుర్తుండిపోయే వ్యక్తి అని అన్నారు. ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారన్నారు. అలీడగ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి, స్వంత రాష్ట్రంలో పేద ప్రజల అవస్థలు చూసి, ఒక సంస్కర్తగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆచార్య జయ శంకర్ అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయడం ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఐడీవోసి సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం టౌన్



## ప్రజావాగ్గేయకారులు గద్దర్‌కు నివాళి: వికాస వేదిక సాహిత్య సంస్థ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
అలుపెరుగని ప్రజా ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ఆట పాటలతో పల్లెలు, గల్లిల నుండి నగరాల వరకు తన గొంతు వినిపించింది. ప్రజలను చైతన్య పరచిన గద్దర్ అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన పీడిత తాడిత ప్రజలహక్కుల కోసం నిరంతం పోరాడి అనేక నిర్భం దాడులను, చీకటి రోజులను చవిచూసిన ప్రజాకళకారుడు, జననాట్య మండలి వ్యవస్థాపకుడు గద్దర్‌కు వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్షులు వెంకటస్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, బి.సత్యనారాయణ, మలిశెట్టి కృష్ణమూర్తి, యడవల్లి శైలజ, గాజుల భారతి, నామవరపు కాంటేశ్వరావు, కొత్త శంకర్‌రెడ్డి, జయవాసు, కే.రామయ్య, నల్ల కృష్ణ, రేళ్ళ శ్రీను, గోవిందు, హుస్సేన్, శోభనాద్రి వసంత, గుడిసె రాజశేఖర్, వీర వెంకట రెడ్డి తదితరులు గద్దర్‌కు సంతాపం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, లింగబోయిన సతీష్, పగడాల నరేందర్, కోడిరెక్కల ఉమా శంకర్, ఆసిఫ్, అఫ్జల్, నాగుల్ మీరా, మద్దెల విజయ్, నెమలికొండ వంశీ, వసిన్ ఖాన్, ఎస్‌కే.ఖాసిం, సతీష్, నరేష్, గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాటల యుద్ధ నౌక గద్దర్‌కు నివాళి: ఐఎఫ్‌టియు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ప్రజా వాగ్గేయకారుడు, సుదీర్ఘకాలం ప్రజల పాటకు ఒక చిరునామాగా నిలిచిన గద్దర్‌కు ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ.వెంకన్న, జి.రామయ్య ఒక ప్రకటనలో నివాళి అర్పించారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమకారుడిగా, కళాకారుడిగా తెలుగు నాట ఎంతో ప్రభావాన్ని కలిగించనవాడు గద్దర్ అని, విప్లవోద్యమంలో తన పాటను, ఆటను భాగం చేశాడని, ఎన్నో నిర్భందాలను, వొడిదుడుకులను ఎదుర్కొని, మృత్యుయుధం నుంచి కూడా బయటపడి, ఉద్యమంలో నిలిచాడని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సైతం తన పాట ద్వారా ఎంతో కృషి చేశాడని, సుధీర్ఘకాలంగా పాటతో నిలిచిన గద్దర్‌కు నివాళి అర్పిస్తూ, ఆయన కుటుంబం కోసం సంతాపాన్ని, సానుభూతిని ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా కమిటీ తెలియజేశారు.

## గద్దర్ మృతి పట్ల ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ప్రముఖ కవి, ప్రజా గాయకులు గద్దర్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గద్దర్‌గా పేరొందిన విఠల్ కవిగా, గాయకుడిగా ఆట, పాటలతో లక్షలాది మంది అభిమానాన్ని చూరగొన్నారని, ప్రజలలో చైతన్యం పాదుగొల్పారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. గద్దర్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్నీ ప్రార్థించారు.

## గద్దర్ మరణం ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటు

### -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో ఆదివారం హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి మరణం ప్రజాస్వామ్యవాదులకు తీరని లోటని, ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పవ్వాళ్ళ దుర్గాప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు.

# పిడిఎస్‌యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి




### -పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను ఉమ్మడి జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గంలో ఆగస్టు 12, 13, 14 తేదీల్లో విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, రాష్ట్ర నాయకులు దీపికాలు మాట్లాడుతూ.. పిడిఎస్‌యూ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను 2023 ఆగస్టు 12, 13, 14 తేదీలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, దీనికి వక్తలుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణలు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కావున ప్రగతిశీల వాదులుగా శాస్త్ర విద్య సాధనకై ఈ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులలో దేశంలో, రాష్ట్రంలో విద్య వ్యవస్థపై చర్చించడంతోపాటు శాస్త్ర విద్య సాధనకే భవిష్యత్తు కార్యాచరణను నిర్మిం చుకుంటుందని వారు ఒక ప్రకటనలో తెలి పారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు సతీష్, వినయ్, కార్తీక్, పార్ధువి, పృద్వి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం పెదకమలాపురం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రజల వద్దకు వెళ్ళి ఉచిత వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఈ వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో 120 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిభిరం 20 మంది రోగులకు రక్తపరీక్షలు నిర్వహిచి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ, తెలంగాణ ప్రభుత్వ వయో వృద్ధులు, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ ప్రియాంక అలా, డీఎం అండ్ హెచ్‌వో డా.శిరీష సూచనల మేరకు ఈ వైద్యశిభిరాన్ని నిర్వహించినట్లు డా.ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు. ఈ వైద్యశిభిరంలో వై.సూర్యనారా యణ, రాజారెడ్డి, పీ.రాజశేఖర్, వై.భాను ప్రసాద్, స్థానిక సర్పంచ్ కే.బాలరాజు, గొందె బాలయ్య, జీ.శరత్, కే.పుల్లయ్య, వి.కామేశ్వ రరావు, పీ.దేశప్ప, బీ.వెంకట్‌రెడ్డి, దుమ్ము గూడెం ఎంపీడీవో ముత్యాలరావు, డా.నాగ ^రాజు, డా.సందీప్, పుల్లారెడ్డి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలి:కూనంనేని

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :* మణిపూర్ మహిళలపై దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని అక్కడ అల్లర్లు పెరిగి విధ్వంసం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం నిరోధించడంలో పూర్తిగా ఫేయిల్ అయ్యిందని అందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆపార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు దోషులను శిక్షించలేదని, మణిపూర్ అల్లర్లపై కనీసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమీక్ష చేయలేదని అన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేందుకు వీటిని ప్రేరేపిస్తున్నారని



అన్నారు. సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, అల్లర్లు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలో వాగులు, చెరువులు తెగిపోవడంతో పాటు గోదావరి వరద ముంపు వలన అనేక ఇళ్లు నీట మునిగి ఎంతో మంది నిశ్రయులు అయ్యారని అన్నారు. వరద ముంపు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం నిధులు విడుదల చేసి అందరికి ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి న్యాయమైన డిమాండ్లు కనీస వేతన చట్టం అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి వారి డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బి.అయోధ్య చారి, రావులపల్లి రాంప్రసాద్, ఎస్కే షాబీర్ పాషా, కమటం వెంకన్న, గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, రేసు ఎల్లయ్య, శ్రీను, శ్రీనివాసరెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, శంకర్, నరేందర్, సలీం, భాస్కర్, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

*అశ్వాపురం,ఆగస్టు06,ప్రభాతవార్త.* తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఆదివారం తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం తెలంగాణ ఉద్యమాన్ని మారుమూల పల్లె నుండి ఢిల్లీవరకు విస్తృత ప్రచారం నిర్వహించి తెలంగాణ భావజాలన్ని వాప్తి చేయడంలో తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.జయశంకర్ రూపొందించిన సిద్ధాంతాన్ని కేసీఆర్ తుంగలోతొక్కి ఆయనను విస్మరించి అధికార దాహంతో ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నాడని విమర్శించారు.

**ప్రజాగాయకుడు గద్దర్‌కు నివాళి............**

ప్రజాగాయకుడు గద్దర్ మృతి రాష్ట్ర పీడిత ప్రజలకు తీరనిలోటని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం అనారోగ్యంతో అపోలో హాస్పిటల్‌లో మృతిచెందిన గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ ఉద్యమంలో



ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా పాటతో ప్రజల్లో ఎంతో చైతన్యం నింపిన గద్దర్ మరణం రాష్ట్రప్రజలకు తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిప్పళ్ళ శ్రీను,మధు, సాయి పాల్గొన్నారు.

# ఎస్సీవర్గీకరణ సాధనకు యువత కీలకపాత్ర పోషించాలి

*అశ్వాపురం,ఆగస్టు06,ప్రభాతవార్త.* ఎస్సీ వర్గీకరణ సాధనకు యువత కీలకపాత్ర పోషించాలని,మాదిగ ఉద్యోగులు వారి శ్రమ ఆర్థిక వనరులను ఎబిసిడి వర్గీకరణకు కృషి చేయాలని జిల్లా ఇంచార్జి ఏపూరి పిలుపునిచ్చారు.ఆదివారం మొండికుంటలోని కెవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఇసంపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపూరి మాట్లాడుతూ దశాబ్దాల దేశ చరిత్రలో పాలకులు



మాదిగలను ఓటువేసే యంత్రాలుగానే ఉపయోగించుకుంటున్నారు తప్ప ఎస్సీ వర్గీకరణ చేపట్టడంలేదని విమర్శించారు.

**నూతనకమిటి సభ్యులు..............**

అధ్యక్షులుగా గు గ్రం ప్రసాద్,ఉపాధ్యక్షులుగా పొడుతూరి కన్నయ్య,ప్రధాన కార్యదర్శిగా ఇరుగు శ్రీకాంత్,కార్యదర్శిగా మిర్యాల బాలకృష్ణ,ప్రచార కార్యదర్శిగా గొడ్ల సతీష్,కోశాధికారిగా కేసుపాక నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ దేవంగి రమణయ్య,సీనియర్ నాయకులు జగన్నాధం పాల్గొన్నారు.

## జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్

*కారేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :*



తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తెలంగాణ ఏర్పాటుకు జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ప్రజల మదిలో ఎల్లప్పుడూ ఉంటారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పేదపోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లిలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి తెలంగాణ ఏర్పాటుకు అంకితం చేసిన వ్యక్తి ఆచార్య జయశంకర్ అని అన్నారు. అ నాటి ఆలోచన, ఆశయాలే ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, వారి ఆశయాలని నిరంతరం కొనసాగుతాయని, ఆయన మన మధ్య లేకున్నా, మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమలపాడు గ్రామ సర్పంచ్ మాలోత్ కిషోర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, మండల యూత్ నాయకులు బానోత్ కోటి, గుగులోత్ హరు, నాయకులు జర్పుల హచ్చు, షేక్ షంషుద్దీన్, షడిఖాన్ ఛైర్మన్ షేక్ సబీ, గ్రామ శాఖలు బానోత్ వీరన్న (చక్రం), అదేర్ల రామారావు, కార్యాలయం ఇన్‌వార్జీ తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహంతో ప్రమాదకర వ్యాధులు



*ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 6*

అనియంత్రిత మధుమేహంతో ప్రమాదకర వ్యాధులు సంభవిస్తాయని మేఘ శ్రీ హస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పిటల్స్ లో ప్రతినెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనియంత్రిత మధుమేహంతో ప్రమాదకర గుండె, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు సంభవించి తీవ్ర అనారోగ్య పాలు చేస్తున్నాయన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి బిపి, షుగర్ అదుపులో ఉంచుకోవాలన్నారు. ఈ అత్యధికులు ఈ జబ్బులకు నెలకు వెయ్యినుంచి ఐదువేల వరకు పైగా ఖర్చు ఉంటుందని అన్నారు. సామాన్యులు ఈ ఖర్చు భరించలేకున్నారన్నారు. అనంతరం క్యాంపులో 100 మందికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తినేని ట్రస్టు సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోశన్‌కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సీపీఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం,క్యాంపు నిర్వాహకులు ఆర్ఎంపిడబ్ల్యు ఏటిఎస్ అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, అకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, క్యాంపు సహాయకులు యంగల గిరి, పండగగోపి, ఇవాంజలిన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జయశంకర్‌సార్ జయంతి



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :* మణుగూరు మండల కేంద్రంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాగృతి జిల్లా అధ్యక్షులు పవన్‌నాయక్ ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. బాలవెలుగు పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. 60 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు రాహుల్‌గౌడ్, భరోసా సభ్యులు అమీన్, బాలవెలుగు నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, శివకృష్ణ, ఆదిత్య, సందీప్, భరత్, నితిన్, దుర్గ, చందులాల్, ప్రవీన్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేట్ కన్వీయన్స్ డ్రైవర్ల వేతనాలు చెల్లించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న సింగరేణి ప్రైవేట్ కన్వీయన్స్ డ్రైవర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. గడిచిన రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యలు పరిష్కరించాలన్నారు. నిర్వాసితులకు ఇచ్చిన టెండర్లకు కాంట్రాక్టర్లు ఎలా వచ్చారని ప్రశ్నించారు. ఒక్కొక్కరికి పది వాహనాలు ఎలా కేటాయించారని అన్నారు. అన్ని అంశాలపై ఏరియా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి డ్రైవర్లకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలవెలుగులో స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :* మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని సంతోష్‌నగర్ గ్రామం నందు గల బాలవెలుగు పాఠశాలలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యం పెంపొందించేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తొలుత ఫ్రెండ్‌షిప్ డే వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మీరా హుస్సేన్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, కె.చంద్రమోహన్, బేతంచర్ల వెంకటేశ్వర్లు, బాలవెలుగు నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్యసాధన కోసం జీవితాన్ని త్యాగంచేసిన

# మహానుభావుడు జయశంకర్‌సార్



గార్ల, ఆగస్టు6 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలనే ఒకేఒకలక్ష్యం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహానుభావుడు ఆచార్య జయశంకర్‌సార్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అన్నారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆదివారం బస్టాండ్ సెంటర్‌లోని కాంస్య విగ్రహానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రవలసవాదుల దోపిడి నుండి తెలంగాణ విముక్తి చెందాలని, రచనల ద్వారా ఉద్యమానికి ముందు వరుసలో ఉండి ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఆరుదశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన శిఖరమని, తెలంగాణ సిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తిదా అని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తెరాస పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గాజుల గణేష్, ఇస్లావత్ రావూజీనాయక్, మండల నాయకులు కోట ఉత్తరయ్య, మీగడ శ్రీనివాస్, రెడ్డిమల్ల ఉమేష్, కాముని శ్రీనివాస్, గద్దపాటి నరసింహ, గుణగండ్ల పెద్దబాబు, కందుల శ్రీనివాస్, మునగాల నాగభూషణం, మునగాల లోకేష్, సోషల్‌మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాస్, పల్లెబోయిన మోహన్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

# సత్తార్‌మియా సేవలు మరువలేనివి



గార్ల, ఆగస్టు6 (ప్రభాతవార్త): బడుగు బలహీన వర్గాల ప్రజల, కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తు సిపిఎం పార్టీకి సత్తార్‌మియా చేసిన సేవలు మరువలేనవని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం పార్టి స్థానిక సీనియర్ నాయకులు సత్తార్‌మియా వర్థంతి సందర్భంగా స్థానిక మంగపతిరావు భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ముస్లీంమైనార్టి సాధారణ కుటుంబంలో జన్మించి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పార్టిశాఖ సమావేశాలకు గ్రామాలకు సైకిల్‌మీద వెళ్ళి పార్టి నిబంధనలకు కట్టుబడి పార్టివిధివిధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పార్టి జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, మేదరమెట్ల గిరిప్రసాద్, అంబటివీరస్వామి, అలవాల సత్యవతి, అలవాల రామకృష్ణ, రమా, రుకంశ్రీనివాస్, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీను, అశోకన, రామకృష్ణ, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, సత్తార్‌మియా కుమారుడు బాజీ, కార్యకర్తలు, తదితరులున్నారు.


గద్దర్ మరణానికి శ్రద్ధాంజలి : అనారోగ్యంతో మరణించిన ప్రజాగాయకుడు, అలుపెరగని పోరాట కెరటం ప్రజాయుద్ధ నౌక గద్దర్ మరణవార్తకు మండల పార్టి ఆధ్వర్యంలో విచారం వ్యక్తం చేస్తు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనంపాటించి శ్రద్ధాంజలి ఘటించి ఆసందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు.

# ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి




గార్ల, ఆగస్టు6 (ప్రభాతవార్త): ఈనెల9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటిఎఫ్ జాతీయనాయకులు గుగులోత్ సక్రు పిలుపునిచ్చారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధి చిన్నకిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతు ప్రపంచంలోనే ఆదివాసీ తెగల సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాలను, పరిరక్షించుకున్నందుకు ఆదివాసీలకు ప్రత్యేక గుర్తింపుగా అంతర్జాతీ ఆదివాసీ దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఐక్యరాజ్యసమితి ఆదేశించినా పాలకప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. అడవుల, సహజవనరుల జీవనోపాదుల కోసం జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలన్నారు. అటవీ పర్యావరణ వ్యతిరేక, ఆదివాసీ వ్యతిరేక, అటవీ సంరక్షణ బిల్లు2023ను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల9న జరిగే ఆదివాసీ దినోత్సవాలలో గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కోరం శేషయ్య, గిరిజన నాయకులు పూనెం నాగరత్నమ్మ, కోరం కౌసల్య, పూనం రాజమ్మ, కోటేష్, రవి, మంకిడి చంద్రకళ, మంకిడి సుజాత, శేఖర్, నాగేశ్వర్‌రావు, తదితరులున్నారు.

## రైల్వేస్టేషన్ అభివృద్ధిపనులు వర్చువల్‌గా ప్రారంభం



మధిర,ఆగస్టు6(ప్రభాతవార్త) ఆజాదికా అమృత్ మహోత్సవాలలో భాగంగా అమృత్‌భారత్ పథకం కింద రైల్వేశాఖ దేశవ్యాప్తంగా 508స్టేషన్లలో ఆధునికీకరణ అభివృద్ధి పనులకు ఆదివారం దేశప్రధాని నరేంద్రమోడి వర్చువల్‌గా ప్రారంభం చారు. ఖమ్మంపార్లమెంట్ పరిధిలోని ఖమ్మం,భద్రాచలంరోడ్ (కొత్తగూడెం),మధిర స్టేషన్లలో ఒక్కోస్టేషన్‌కు రూ.25.40కోట్ల అంచనాతో చేపట్టనున్న పనులు ఈక్రమంలో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మధిర రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైల్వే అధికారులు,ప్రజాప్రతినిధులు,రాజకీయనాయకులు పాల్గొన్నారు. భారతీయజనతాపార్టీ కిసాన్‌మోర్చారాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లిశ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలిగుమ్మంగా చరిత్రకలిగిన మధిర రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం పట్ల ప్రధాని మోడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈనిధులతో స్టేషన్ పరిధిలో ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలతో పాటు ప్లాట్‌ఫాం విస్తరణ, స్టేషన్ పరిసరాలలో సుందరీకరణ పనులను చేపట్టనున్నారని అన్నారు. మధిర ప్రాంత ప్రజల ఎంతోకాలంగా అడుగుతున్న రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి సంబందించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ద్వారా రైల్వేశాఖ మంత్రికి విన్నవించడం జరిగిందని, త్వరలోనే ఈపనులు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకుడు కౌన్సిలర్ మల్లాదివాసు మాట్లాడుతూ మధిర స్టేషన్‌ను ఆధునీకీకరించడం ద్వారా ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందనున్నాయని, ఈస్టేషన్ పరిధిలో తెలంగాణతో పాటు సరిహద్దురాష్ట్రం ఏపి నుండి పెద్దసంఖ్యలో ప్రయాణీకులు దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారన్నారు. ఈస్టేషన్‌లో ఆధ్యాత్మికప్రాంతాలు, మహానగరాలకు వెళ్ళే వారు అధికంగా ఉంటుందని, ప్రయాణీకుల సౌకర్యార్థం రైళ్ళ రాకపోకలలో మధిర స్టేషన్లో హాల్ట్ కల్పించాలని ఆయన రైల్వే అధికారులను,రైల్వేమంత్రిని కోరారు.

## రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 6

15 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న 4500 మంది రెండో ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ స్టేట్ రెండో ఎఎన్ఎం యూనియన్ (ఎఐటియూసి) ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు టి.జయమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా వివక్షకు గురవుతున్న రెండో ఎఎన్ఎంలను ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడానికి కృషి చేయాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలు సేవలందించిన హెల్త్ డిపార్టుమెంట్‌ను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఒకే చదువు, ఒకే పని చేసేపుడు వ్యత్యాసం ఎందుకన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న రెండో ఎఎన్ఎంలకు ఎటువంటి పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని ఎఐటియూసి ఆధ్వర్యంలో పో రాటం చేస్తున్నట్టు తెలిపారు. జనవరి 12న ఇందిరా పార్కు వద్ద ధర్నా, ఫిబ్రవరి 7న చలో అసెంబ్లీ ముట్టడి జరుగుతుందని తెలిపారు. జులై 10న కమిషనర్ కార్యాలయం ముట్టడికి దరలి వచ్చిన మహిళలను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. చదువు లేని 14,000 మందిని విఆర్ఓలను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం నూతనంగా ఉద్యోగాలు సృష్టించిందన్నారు. 60 సంవత్సరాలు దాటిన విఆర్ఓల కుటుం బ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. చదువు ఉండి 15 సంవత్సరాల అనుభవం ఉన్న రెండో ఎఎన్ఎంలను ఎందుకు విస్మరిస్తున్నదో తెలియదన్నారు. సోమవారం గ్రీవెన్స్‌లో ఎవరికి వారు కలెక్టర్‌కు ఆర్జీలు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దబీరవల్లి, రావినూతల, బంధం కృష్ణవేణి, ముష్టికుంట్ల బంధం శ్రావణి, చిరునోముల పి.వాణి, కలకోట టి.విజయరత్నం. బ్రహ్మణపల్లి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

నేడు అనగా సోమవారం మండలంలోని వినాయకపురం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు ఒ ప్రకటనలో తెలిపారు. వినాయకపురం 33/11కెవి సబ్ స్టేషన్‌కు వచ్చు 33కెవి వినాయకపురం ఫీడర్ మరమ్మత్తులు కారణంగా ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకూ వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్ స్టేషన్‌ల పరిధిలో గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

## పల్లె ప్రకృతి వనంతో పథకాలు దూరం




కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త

పల్లె ప్రకృతి వనంతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు దూరమవుతున్నాయి. మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి పథకం, పోలింగ్ కేంద్రంల చుట్టూ పల్లె ప్రగతి వనం ఉండటంతో ప్రజలు పథకాలకు దూరమవుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రంకు పిల్లలకు తల్లిదండ్రులు పోయి కోడిగుడ్లు, పౌష్టికాహారం తీసుకోవాలంటే అంగన్‌వాడీ కేంద్రంకు వెళ్ళాలి కానీ పల్లె ప్రగతి వనం ఉండుట వలన మధ్యలో పాముల భయంతో ధైర్యం చేసి అంగన్‌వాడీ కేంద్రం టీచర్ మాత్రమే వెళుతుంది. మిగతా లబ్దిదారులు వెళ్ళలేకపోతున్నారు. దీని వలన అంగన్‌వాడీ కేంద్రం మూతపడే అవకాశం ఉంది. మంచినీటి ట్యాంక్ మధ్యలో ఉన్నందున ట్యాంక్ ఎక్కాలన్నా, దిగాలన్నా, శుభ్రం చేయాలన్నా, శుభ్రం చేయలేక కల్తీ నీటిని సరఫరా చేస్తున్నట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. పోలింగ్ కేంద్రంకు సౌకర్యాలు లేనందున మార్చేందుకు ఆర్డిఓ తహశీల్దార్ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఒక్క పల్లె ప్రకృతి వనంతో మూడు పథకాలు గ్రామానికి దూరం అవుతున్నాయి. గ్రామం మధ్యలో ఉన్న పల్లె ప్రగతి వనంను మార్చాలని, లేనిచో ఉన్న పథకాలకు సక్రమమైన దారిని ఏర్పాటు చేయాలని గ్రామ పాలకవర్గమును, మండల స్థాయి అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అంగన్‌వాడీల్లో మింగుడు పడని ముద్ద

### - సన్న బియ్యం సరఫరా చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్న పిల్లల తల్లిదండ్రులు



కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త

కల్లూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాలు ఉండగా వీటి పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న 5 సంవత్సరాల్లోపు పిల్లలకు లావు బియ్యంతో భోజనాన్ని వడ్డించడంతో మింగుడు పడటం లేదని చిన్నపిల్లల తల్లిదండ్రులు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలుక సన్న బియ్యం సరఫరా చేస్తుండగా చిన్న పిల్లలకు సన్న బియ్యం ఇవ్వానని చెప్పి, ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో పిల్లలకు లావు బియ్యం ముద్దలు మింగుడు పడటం లేదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

దీంతో హాజరు శాతం తగ్గిపోవడం, పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందకపోవడం జరుగుతుందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఎక్కువగా ఈ కేంద్రాలకు పేద, నిరుపేద, చిన్న పిల్లలు, తల్లులు కేంద్రాల సేవలను వినియోగించుకుంటూ ఉంటారు. అన్నీ బాగున్నా సన్న బియ్యం సరఫరా చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చిన్న పిల్లలు సన్న బియ్యం అయితే ఇష్టంగా తింటారు. లావు బియ్యం అయితే కష్టంగా తింటారు. ప్రభుత్వం ఆలోచించి సన్న బియ్యంను అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసి పూర్తి స్థాయిలో పౌష్టికాహారాన్ని అందించాలని పిల్లలు తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

### నామా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖాకీ చొక్కాలు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపి నామా నాగేశ్వరరావు సహకారంతో నామా ముత్తయ్య ట్రస్ట్ ద్వారా దాదాపు 300ల మంది



ఆటో డ్రైవర్‌లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌లకు ట్రాఫిక్ రూల్స్ కు సంబంధించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ బిర్రం వెంకటేశ్వరరావు, టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాషరావు, మందపాటి మోహన్, చిప్పనపల్లి బజారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్సుకు తప్పిన ప్రమాదం



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

వ నారంవారిగూడెం సమీపంలో ఆర్‌టిసి బస్సుకు ప్రమాదం తప్పింది. సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు అదుపుతప్పి రోడ్డు దిగువ డ్రైనేజీభాగం వైపు దూసుకెళ్ళింది. అయితే బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులకు స్వల్ప గాయాలు మినహా ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## జిపి కార్మికుల విన్నూత్న నిరసన



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

పలు డిమాండ్ల సాధనకై గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో కార్మికులు చెవిలో బూట్ పాలిష్ చేస్తూ విన్నూత్నరీతిలో తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పాలకులు జిపి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల స్పందించి చర్చలకు పిలవాలని కోరారు. జరుగుతున్న సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి వెంకటప్పయ్య, కేసుపాక నర్సింహారావు, మట్లకుంట కామేశ్వరావు, మూల అప్పన్న, ముత్తారావు, ఆరేపల్లి నాగేంద్రరావు, కట్ట శ్రీను, నాగమణి, రాము, రాధాకృష్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## శ్రీగురు పురస్కార అవార్డు అందుకున్న విజయమారుతీశర్మ



దమ్మపేటరూరల్,ఆగస్టు 6 (ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వేదపండితులు విజయమారుతీ శర్మకు ఆదివారం అరుదైన గౌరవ పురస్కారం దక్కింది. ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు పట్టణంలో అఖిల భారతీయ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీగురుపురస్కారమ్ కార్యక్రమానికి ఏపి దేవాదాయ దర్మాదాయ శాఖా మంత్రి,ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. జ్యోతిష్య,వాస్తు సిద్ధాంతి రంగంలో వేశేషసేవలందించినందులకు, భారతీయ సంస్కృతి సాంప్రదాయములను బ్రాహ్మణ ధర్మములను విశ్వవ్యాప్తంగా సంరక్షించుటలో కృషి చేసినందులకు పట్టణానికి చెందిన కామవరపు విజయమారుతీశర్మకు ' సిద్ధాంత,ఆగమ కేసరి ' బిరుదుతో సత్కరించారు. ఇట్టి బిరుదును అఖిల భారతీయ బ్రాహ్మణ సంఘం జాతీయ అద్యక్షులు డా॥గోవిండ్ కులకర్ణి,ఏపి అధ్యక్షులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి అందించారు. ఈసందర్భంగా మారుతీశర్మ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు ఇచ్చిన మహాపాండిత్య అభ్యసనము వల్లనే ఈ గౌరవ సత్కారం లభించిందని, వారికి ఆజన్మాంతం ఋణపడి ఉంటానని అన్నారు. దాదాపుగా వేలమంది పండితాచర్యుల నడుమ తనను గుర్తించిన బ్రాహ్మణ సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జయశంకర్ జయంతి వేడుక



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి వేడుకను మండల పరిధిలోని నారాయణపురం విశాల సహకార పరపతి సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు నిర్మల పుల్లారావు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు జయశంకర్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపిపి

అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):



ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతిపట్ల ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆదివారం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసి ఆలపించిన అమ్మా తెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా పాటలు ఎంతో ప్రాచుర్యం పొందాయని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అటవీ శాఖ సిబ్బందిపై దాడి

## -పోలీసులకు ఇరువర్గాలు ఫిర్యాదులు-ఇద్దరు సర్పంచులతో పాటు పలువురిపై కేసులు నమోదు

**కారేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పోడు భూమిలో బోర్డు వేస్తున్నారని సమాచారం మేరకు వాటిని అడ్డుకోవటానికి వస్తున్న ఫారెస్టు అధికారులపై ఇద్దరు అధికార పార్టీ సర్పంచులు దాడులు చేసి గాయపర్చిన ఘటన కారేపల్లి మండలం మాణిక్యారం వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఇరువురు సర్పంచులతో పాటు మరో 5గురిపై కేసు నమోదైంది. దీనికి



సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... కారేపల్లి మండల పరిధిలోని మాణిక్యారం గుడితండా సమీపంలో పోడులో సాగుదారులు బోర్డు వేయటానికి బోరు యంత్రాన్ని తీసుకువచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు తాళ్ళగూడెం, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్, ఎఫ్‌బీవో నక్కనబోయిన రమేష్, సిబ్బంది, వాంకుడోత్ వీరేంద్ర, కడియాల రాధాకృష్ణ, భూక్యా బార్గవ్‌లు జీపులో శనివారం రాత్రి పోడు ప్రాంతానికి వెలుతున్నారు. బోరు నిర్మాణ పోడుకు ఫారెస్టు అధకిఆరులు వస్తున్నారని తెలసుకున్న చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, మాణిక్యారం సర్పంచ్ భూక్యా రంగారావు, వారి అనుచరులైన ఉప్పల శ్రీను, అజ్మీర బిక్కులాల్, అజ్మీర రమేష్‌లు కారులో గుడితండా సమీపంలోని మూలమలుపు వద్ద ఫారెస్టు అధికారుల జీపును అడ్డుకున్నారు. అధికారుల వద్ద ఉన్న సెల్ ఫోన్లను లాక్కొని, జీపులో ఉన్న ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్‌ను జీపులో నుండి గుంజి దాడి చేశారు. ఈ క్రమంలో ఎఫ్ఎస్‌వోకు చేతికి గాయమై రక్తం వచ్చింది. అడ్డుకోబోయిన ఎఫ్‌బీవో ఎన్ రమేష్‌పై కర్రలతో దాడి చేశారు. ప్రభుత్వం బోర్లు వేసుకొండి. అంటే మీరు అడ్డుకుంటారా, మీ అంతు చూస్తామంటు వారి బెదిరించారు. బోర్ల నిర్మాణం అయి వాహనం పోడు ప్రాంతం నుండి వెళ్ళేంత వరకు ఫారెస్ట్ అదికారులను నిర్బందించి అనంతరం వదిలివేశారు. ఈ విషయాన్ని ఫారెస్టు అదికారులు ఎఫ్ఆర్‌వో సిద్దార్ధరెడ్డికి తెల్పటంతో ఎఫ్ఆరోవో ఆధ్వర్యంలో బాధిత సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఇరువురి సర్పంచులతో పాటు మరో 5గురిపై కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.

**– పోలీసులకు సర్పంచ్ ఫిర్యాదు**

చీమలపాడు నుండి మాణిక్యారం వస్తున్న తమ వాహనానికి ఎదురుగా వచ్చి ఢీ



కొట్టటమే కాకుండా కులం పేరుతో ధూషించారని చీమలపాడు సర్పంచ్ కిషోర్, మాణిక్యారం సర్పంచ్ భూక్యా రంగారావులు పోలీసులకు పిర్యాదు చేశారు.

**– బోర్లు వేయిస్తామని వసూళ్ళ దందా చేస్తున్నారు.... ఎఫ్ఆర్వో సిద్దార్ధరెడ్డి**

పోడుకు ఏలాంటి హక్కులు లేకున్నా దానిలో రూ. లక్ష ఇస్తే బోర్లు వేయిస్తామంటూ కొందరు పోడు సాగుదారులను మభ్యపెట్టి వసూళ్ళ దందాకు పాల్పడుతున్నారని ఎఫ్ఆర్వో సిద్దార్ధరెడ్డి తెలిపారు. మాణిక్యారం సమీపంలోని పోడులో శనివారం రాత్రి బోరు వేస్తున్నారని తెలిపి వెళ్ళిన ఎఫ్ఎస్‌వో, ఎఫ్ఆర్వో ఇతర సిబ్బందిపై సర్పంచులు దాడి చేశారని తెలిపారు. బోరు వేసిన వ్యక్తికి గిరిజనేతరుడు అని అతనికి హక్కుపత్రం లేదన్నారు. క్షేత్రస్ధాయి వెళ్ళితే బోరు అనవాలు కనబడకుండా బోరు పాయింట్‌పై మూతవేసి మట్టి కప్పారన్నారు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయటంతో పాటు ఫారెస్టు ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు ఎప్ఆర్వో తెలిపారు.

**– ప్రభుత్వ తీరుతోనే ఉద్రిక్తతలు : సీపీఐ (ఎం)**

రాష్ట్ర ప్రభుత్వం పోడుపై నాన్చుడు ధోరణి తీరుతోనే పోడులో ఉద్రిక్తతలు చోటేచేసుకుంటున్నాయని సీపీఐ (ఎం') జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర విమర్శించారు. పోడులో బోర్లు నిర్మాణం చేసుకోవచ్చని విద్యుత్ కనెక్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్ధాయిలో పోడుదారులపై నిర్బందాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఫారెస్టు అదికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనందునే నిర్బాందాలు, ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయన్నారు. పారెస్టు అధికారులపై దాడులు సరైన చర్యలు కాదని దానిని ఖండిస్తున్నట్లు తెలిపారు. పోడు సమస్యను శాంతియుతనంగా నే పరిష్కరించుకోవాలి తప్ప దాడులతో కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పోడులో బోర్ల నిర్మాణం, విద్యుత్ కనెక్షన్ అడ్డు చెప్పకుండా అటవీ శాఖకు ఆదేవాలివ్వాలని డిమాండ్ చేశారు. – బోర్ల నిర్మాణం అడ్డుకుంటున్నారని నిర్బందం

**– పోలీసులకు ఇరువర్గాలు ఫిర్యాదులు**

**– ఇద్దరు సర్పంచులతో పాటు పలువురిపై కేసులు నమోదు**

పోడు భూమిలో బోర్లు వేస్తున్నారని సమాచారం మేరకు వాటిని అడ్డుకోవడానికి వస్తున్న ఫారెస్టు అధికారులపై ఇద్దరు అధికార పార్టీ సర్పంచులు దాడులు చేసి గాయపర్చిన ఘటన కారేపల్లి మండలం మాణిక్యారం వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఇరువురు సర్పంచులతో పాటు



మరో ఐదుగురిపై కేసు నమోదు అయింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... కారేపల్లి మండల పరిదిలోని మాణిక్యారం గుడితండా సమీపంలో పోడులో సాగుదారులు బోర్లు వేయటానికి బోరు యంత్రాన్ని తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు అధికారులు తాళ్ళగూడెం పారెస్టు సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్, ఎఫ్బఈవో నక్కనబోయిన రమేష్, సిబ్బంది వాంకుడోత్ వీరేంద్ర, కడియాల రాధాకృష్ణ, భూక్యా బార్గవ్‌లు జీపులో శనివారం రాత్రి పోడు ప్రాంతానికి వెలుతున్నారు. బోరు నిర్మాణ పోడుకు ఫారెస్టు అధికారులు వస్తున్నారని తెలుసుకున్న చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, మాణిక్యారం సర్పంచ్ భూక్యా రంగారావు వారి అనుచరులైన ఉప్పల శ్రీను, అజ్మీర బిక్కులాల్, అజ్మీర రమేష్‌లు కారులో గుడితండా సమీపంలోని మూలమలుపు వద్ద ఫారెస్టు అధికారుల జీపును అడ్డుకున్నారు. అధికారుల వద్ద ఉన్న సెల్ పోన్లను లాక్కొని, జీపులో ఉన్న ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ దేవర రమేష్‌ను జీవులో నుండి గుంజి దాడి చేశారు. ఈ క్రమంలో ఎఫ్ఎప్‌వోకు చేతికి గాయమై రక్తం వచ్చింది. అడ్డుకోబోయిన ఎఫ్‌బీవో ఎన్ రమేష్‌పై కర్రలతో దాడి చేశారు. ప్రభుత్వం బోర్లు వేసుకొండి. అంటే మీరు అడ్డుకుంటారా... మీ అంతు చూస్తామంటూ వారి బెదిరించారు. బోర్ల నిర్మాణం అయి వాహనం పోడు ప్రాంతం నుండి వెళ్ళేంత వరకు ఫారెస్టు అదికారులను నిర్బందించి అనంతరం వదిలివేశారు. ఈ విషయాన్ని ఫారెస్టు అధికారులు ఎఫ్ఆర్‌వో సిద్దార్ధరెడ్డికి తెల్పటంతో ఎఫ్ఆర్వో ఆధ్వర్యంలో బాధిత సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఇరువురి సర్పంచులతో పాటు మరో 5గురిపై కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.

## రహదారి మరమ్మత్తు పూర్తి

**కారేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** సింగరేణి మండలం మాదారం కారేపల్లి రహదారి మార్గంలో శనివారం 10గంటల సమయంలో కారేపల్లి టూ మాదారం పోయే రూట్‌లో పేరుపల్లి దగ్గర మల్లన్నగూడెం మూల మలుపు దగ్గర కల్వర్టు కూలిపోవడం జరిగింది. వెంటనే వైస్ ఎంపీతపీ రావూరి శ్రీనివాసరావు ఆర్ అండ్ బి అధికారులకు సమాచారం అందించారు. ఆర్ అండ్ బి అధికారుల దగ్గర స్పాట్‌లో సిమెంట్ బుర్రలు లేకపోతే కారేపల్లి గేట్ దగ్గర ఉన్న 6సిమెంట్ బుర్రలను దుగ్గినేని చంద్రంతో రావూరి శ్రీనివాసరావు మాట్లాడి



తేవడం జరిగింది. ఏసీబి లేకపోవడంతో నారాయణతో మాట్లాడి తీసుకొచ్చారు. 2ట్రాక్టర్‌లు కూడా అప్పటికప్పుడే సమకూర్చారు. యుద్ధ ప్రాతిపదికన రాత్రి 7:30గంటలకు పని పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుతం అన్ని వాహనాలు నడుస్తున్నాయి. ఈ



కార్యక్రమంలో రావోజితండా సర్పంచ్, రావోజి తండా, పేరుపల్లి పంచాయితీ సెక్రటరీలు, గ్రామస్తులు అజ్మీర వీరునాయక్, షరీఫన, రాజు, రామకృష్ణ, పుట్ట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన జీవన్‌లాల్



**కారేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండలంలోని పలు బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ఇన్‌కమ్ టాక్స్ కమిషన్ లావుడ్యా జీవన్‌లాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. మండల పరిధిలోని వెంకట్యాతండాలో శనివారం రాత్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆంగోత్ బన్సిలాలన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వెంకట్యాతండా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బానోతు భాస్కర్‌నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉండడంతో వారి ఇంటికి వెళ్ళి అతన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం మృతుడు బన్సీలాల్ భార్య అంకిను, గ్రామ శాఖ అద్యక్షుడు భాస్కర్‌ను ఆర్ధిక సాయం అంధించారు. జీవన్‌లాల్ వెంట బీఆర్ఎస్ మండల అద్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, మండల నాయకులు అజ్మీర వీరన్న, సర్పంచ్ బానోత్ కుమార్, లైవ్ జిల్లా ఇన్‌చార్జ్ బాలునాయక్, గ్రామ శాఖ కార్యదర్శి జగన్‌నాయక్, నాయకులు డాక్టర్ బాబులాల్, బావుసింగ్, నంద్యా, గాంగ్య, మంగ్లునాయక్, యువకులు మోహన్, అఖిల్, ఉదయ్, నరేష్, బాలాజి, వీరన్న, పన్నర్, శ్రీను, ప్రేమ్, ఇంద్రజిత్ తదిరులు పాల్గొన్నారు.

## గద్దర్ నివాళులర్పించిన నాయకులు

**కారేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ప్రజా ఉద్యమ కెరటం గద్దర్ అని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కె నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి వై ప్రకాష్‌లు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయాలలో గద్దర్ మృతికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలకుల నిరంకుశ ద్రోరణి, పేదలపై భూస్వాముల దౌర్జన్యాలు, దోపిడిని తన గళంతో ఆడి, పాడి ప్రజలలో చైతన్యం తెచ్చారన్నారు. గద్దర్ మృతి చెందిన ఆయన ఆట, పాట ప్రజల గుండెలలో చిరస్ధాయిగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నాయకలు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, న్యూడెమోక్రసీ నాయకలు వై జానకి, కోయల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన గౌరిగూడెం సర్పంచ్ ముత్తారెడ్డి



**సత్తుపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త:** సత్తుపల్లి పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లెలమూడి మోహన్‌బాబును మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి ఆదివారం స్టేషన్‌లో మర్యాధ పూర్వకంగా కలిశారు. సీఐని కలిసిన వారిలో ఆ పార్టీ ప్రముఖులు మందపాటి రవీంధర్‌రెడ్డి, తోట గణేష్, టెక్స్‌మో కృష్ణారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

# మూగబోయిన ప్రశ్నించే గొంతు



*తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త*

తన ఆటపాటలతో తెలంగాణ ప్రజలను ఉత్తేజపరచిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణంతో తల్లాడలో విషాదం నెలకొంది. విద్యార్థి దశ నుండే విప్లవ రాజకీయాలకు ఆకర్షితులై ఉస్మానియా యూనివర్శిటిలో ఇంజనీరింగ్‌లో చేరి మధ్యలోనే స్వస్తి పలికి విప్లవోద్యమంలో అడుగు పెట్టారని ప్రముఖ గోపిశెట్టి వెంకటేశ్వరరావు గద్దర్ మరణంతో లాల్ సలాం తెలిపారు. జన నాట్యమండలి వ్యవస్థాపకుల్లో ఒకరైన గద్దర్ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లపై నిషేధం విధించడంతో గద్దర్ కూడా అజ్ఞాతంలోకి వెళ్ళారు. 1989లో నిషేదం ఎత్తివేశాక గద్దర్ రాజమండ్రిలో తొలిసారి ఏర్పాటు చేసిన సభకు జిల్లా నుండి పెద్ద సభలో తరలివెళ్ళారు. గద్దర్ ప్రతి పాట తూటాల్లా ప్రజల హృదయాల్లోకి దూసుకుపోయేది. గద్దర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఎంతో మంది కవులు, కళాకారులుగా ఎదిగారు. ఆట పాటల ద్వారా పేదల పక్షాన ముందుండి పాలకులను ప్రశ్నించే వారని, పోలీస్‌ల ఎన్‌కౌంటర్లపై కూడా బాధిత కుటుంబాల పక్షాన ప్రశ్నించే గొంతుక మూగబోయిందని, పాట ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో గద్దర్ ఉంటారని, అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. నక్సల్స్ బరి ఉద్యమంలో కీలకంగా మారి బండెనక బండి కట్టి, పదహారు బండ్లు కట్టి ఏ బండ్లో వస్తావు కొడుకో నిజాం సర్కారోడా అంటూ ప్రజలను చైతన్యపరచిన గద్దర్ మృతి తీరని లోటని రసమయ కళా సమితి అధ్యక్షులు రావుల గోపిగౌడ్ వాపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం జిల్లాలో దివంగత వంగపండు ప్రసాద్‌రావుతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. గద్దర్ తన అస్థిత్వాన్ని కాపాడుకుంటూనే పేదల పక్షాన పోరాటం చేశారు. ఒకప్పుడు ఎన్నికలను బహిష్కరించిందని పిలుపునిచ్చిన గద్దర్ ఇటీవల ఓటుతోనే రాజ్యాధికారం తేవాలనే లక్ష్యంతో తన స్వగ్రామంలో ఓటు నమోదు చేసుకోవటం చూస్తే ఎన్నికలు ప్రకటన రాకముందే దూరం కావడం దిగ్భ్రాంతికి గురిచేసింది.

# ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులు



*పెనుబల్లి రూరల్, ప్రభాతవార్త:*

ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈయన మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు

పొట్ల వెంకటేశ్వరావు, చీపి నర్సింహారావు మరియు పౌర హక్కుల సంఘం నాయకులు గద్దర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ వేముల నర్సింహారావు మాట్లాడుతూ గాయకుడు గద్దర్ ఉన్నత చదువులు చదువుకొని కూడా ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేశారని, ఆయన ఆటా, పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించారని, తెలంగాణ ప్రజలు ఆయనకు రుణపడి ఉన్నారని అన్నారు. గద్దర్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన అన్నారు. చీపి నర్సింహారావు మాట్లాడుతూ ప్రజా గొంతుక మూగ పోయిందని, తెలంగాణ తొలితరం ఉద్యమం నుండి పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై గలం విప్పి ప్రజలను చైతన్య పరిచినటువంటి మహోన్నత వ్యక్తి గద్దర్ మరణం బాధాకరమని అన్నారు. గద్దర్‌కు నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు పొట్ల పల్లి వెంకటేశ్వరరావు వేముల కిరణ్, మట్టా మాధవరావు, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకుడు మిద్దె స్వామి తదితరులున్నారు.

# ఢిల్లీ యాత్రకు వెళ్లిన మున్సిపల్ చైర్మన్

*సత్తుపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌పార్టీ నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులను దేశ రాజధాని ఢిల్లీ విహార యాత్రకు తీసుకెళ్లారు. ఈ ఢిల్లీ టూర్‌లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కూసంపూడి ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీను, వేంసూరు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరారవు, సత్తుపల్లి,



పెనుబల్లి జెడ్పిటీసీలు కూసంపూడి రామారావు, చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు బీఆర్ఎస్ పట్టణ అ ధ్యక్షుడు పాలెపు రామరావు, ససుపతి చందర్రావు, సత్తుపల్లి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె. రఫీలు ఈ యాత్రలో పాల్గొన్నారు.దేశ రాజధాని ఢిల్లీలోని చరిత్ర గల ప్రదేశాలైన రాష్ట్రపతి భవనం, నూనత పార్లమెంట్ భవనం, జంతర్ మంతర్, ఇండియా గేట్ తదిరత ప్రసిద్దిగల ప్రదేశాలతో పాటు ఆగ్రాలోని అత్యంత సుందరమైన తాజ్‌మహల్ మొదలగు చరిత్రగల ప్రదేశాలను ఎంపీ నామా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు రోజులు పాటు ఈ ప్రజా ప్రతినిధులు పర్యటించి స్వగ్రామాలైన సత్తుపల్లికి ఆదివారం చేరుకోవడం జరిగింది.

# మిషన్ భగీరథ వర్కర్లను క్రమబద్ధీకరించండి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

ప్రజలకు మారు మూల గ్రామాల్లో నివశిస్తున్నటువంటి ప్రజా నికానికి తాగునీరు అందిస్తున్న మిషన్ భగరథ పధకంలోని చిరు ఉద్యో గులను క్రమబద్ధీకరిచాలని అసెంబ్లీ సమా వేశాలు ముగింపు రోజైన ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. అసెంబ్లీలో పలు అంశాలపై ప్రసంగించిన ఎమ్మెల్యే సండ్ర మిషన్ భగీరథ పధకం గురించి కూడా ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ పధకంలో 20 నుండి 25 ఏళ్లగా టెంప్రవరీ వర్కర్లగా పనిచేస్తున్న చిరుదోగ్యులు

,మిషన్ భగరీథలో పనిచేస్తున్న ల్యాబ్ ఆపరేటర్‌లు వీరికి నెలల తరబడి వేతనాలు అందకపోయేసరికి ఇబ్బందులకు



గువరతున్నారని, వీరిని ఆర్టీసీ కార్మికులను క్రమబద్ధీకరించినట్లు వీరిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విధంగా సీఎం కేసీఆర్ దృష్టి సారించాలని ఎమ్మెల్యే సండ్ర సభ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 334 మంది కంప్యూటర్ ఆపరేటర్‌లుగా పనిచేస్తున్నారని, అలాగే ఎంజి, ఎన్ఆర్ఈజీఎస్ పధకంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు



కొంత మందికి సెర్ప్‌లో ఉద్యోగాలు ఇచ్చి మిగతా వారిని ఆపారని, వీరిని కూడా పరిగణలోకి తీసుకోవాలని, ఎమ్మెల్యే సండ్ర అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం అన్ని శాఖల ఉద్యోగులను కేసీఆర్ క్రమబద్ధీకరించు తున్నారని, అలాగే వివిధ శాఖలో తాత్కాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులపై కూడా దృష్టి సారించి వారిని కూడా క్రమబద్దీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు స్పందించిన రాష్ట్ర, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ముగింపు రోజు ఆదివారం అసెంబ్లీ ఆవరణలో సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మర్యాధ పూర్వకంగా కలిశారు.




## మణిపూర్‌లో మృతుల కుటుంబాలకు సంతాపం



*తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త*

మణిపూర్‌లో మృతుల కుటుంబాలకు స్థానిక చర్చిలో పాస్టర్ పరంజ్యోతి, అజయ్, విజయ్‌బాబు ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఆదివారం చర్చిలో జరిగిన కార్యక్రమంలో కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేస్తూ, నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అనుమోలు బుద్దిసాగర్‌కు మాతృ వియోగం

*తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంగన్నపేట మాజీ సర్పంచ్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు అనుమోలు బుద్దిసాగర్‌కు మాతృ వియోగం కలిగింది. ఆమె తల్లి కమలమ్మ (93) గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. బుద్ధిసాగర్ తండ్రి అనుమోలు రాఘవయ్య (95) జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేశారు. రాజకీయాలతో పాటు గ్రామంలో కుటుంబానికి గుర్తింపు ఉంది. కమలమ్మకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కమలమ్మ మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. ఆమె మనుమడు అనుమోలు వంశీకృష్ణ ప్రస్తుతం వెంగన్నపేట ఉప సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నారు. కమలమ్మ మృతిపట్ల టీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, వెంగన్నపేట సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, కలకొడిమ సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు.

## అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయా

## - ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు



*తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త*

మండల పరిషత్ అధ్యక్షుడిగా దొడ్డా శ్రీనివాసరావు నాలుగేళ్ళు పూర్తైన సందర్భంగా ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో సిబ్బందికి ఎంపిపికి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో సిబ్బంది ఎంపిపికి కేక్ తినిపించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ అప్పుడే నాలుగు సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఎంపిపిగా అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయానని వాపోయినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో సూపరెండెంట్ వాణిశ్రీ, కృపారాణి, సిబ్బంది షేక్ దస్తగిరి, సీహెచ్. వీరయ్య, శైలజ, వెంకటేశ్వరరావు, వీరమోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

## బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే అణగారిన వర్గాలకు న్యాయం: అల్లిక



తిరుమలాయపాలెం, ఆగస్టు 6, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించినప్పుడే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇప్పుడున్న తెలంగాణలో పాలించిన వారు అగ్రకులాలకు చెందిన వారే అని ఆయన అన్నారు. అగ్రకులాల వారు ఉన్నంతకాలం అణగారిన వర్గాలకు న్యాయం చేకూరుతుందని వారి జీవితాల్లో అప్పుడే వెలుగు చేరకుంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 3వ సారి అధికారం చేపట్టేందుకు ప్రజలను మభ్యపెడుతున్నాడని, నెరవేరని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో ప్రజల్ని మోసం చేసేందుకు బీసీ బంధువు అని రైతు రుణమాఫీలో కూడా విడతల వారీగా అమలు చేస్తానని చెప్పి తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి చేతులెత్తేస్తాడని అన్నారు. ఇప్పలేదని పాలేరులో నీలిజెండా ఎగరబోతుందని నియోజకవర్గంలో బీఎస్పీ పట్టు బిగిస్తుందని ఎవ్వరిని పార్టీలతో ఏకమైన ఒంటరిగా పోటీ చేసి పాలేరు గడ్డపై ఎలిఫెంట్ ఎగరేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీసీ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేటప్పుడు ఒక్కడినే వచ్చా... వెళ్ళేటప్పుడు ఎన్నో బంధాల్ని వీడిపోతున్న: పుల్లయ్య



తిరుమలాయపాలెం, ఆగస్టు 6, ప్రభాతవార్త :
విధి నిర్వహణలో భాగంగా తిరుమలాయపాలెం తహశీల్దార్గా వచ్చేటప్పుడు ఒక్కడినే వచ్చా.... వెళ్ళేటప్పుడు ఎన్నో బంధాలను వీడి వెళ్ళవలసి వచ్చిందని తహశీల్దార్ డి పుల్లయ్య అన్నారు. సుమారు 2సంవత్సరాలు పాటు తిరుమలాయపాలెం తహశీల్దార్గా ప్రజలకు ఎంతో ఉత్తమ సేవలు అందించి బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి వెళ్తున్న సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన తోటి ఉద్యోగులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తిరుమలాయపాలెం మండలంలో విధి నిర్వహణలో ఎవరికి ఇబ్బంది కలగకుండా పనిచేసిన సంతృప్తి మరి ఎక్కడ కనిపించలేదని ఒక్క ప్రజా ప్రతినిదులు ప్రజలు ఎంతో చైతన్యవంతులని అన్నారు. ఉద్యోగులకు ఏలాంటి ఒత్తిడి లేకుండా ప్రజలు సహకరించారని, దానివల్ల ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేశానని అన్నారు. పని వత్తులలో భాగంగా తోటి ఉద్యోగులను ఏమైనా కష్టం కలిగిస్తే మన్నించావాలన్నారు. వ్యక్తిగతంగా ఎవరిపైన కక్ష సాధింపు చేయలేదని విధి నిర్వహణలో భాగంగానే గురుతర బాధ్యతలుపై కోప్పడి ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్నాయక్, జడ్పీటీసీ వెల్లం శ్రీను, సొసైటీ చైర్మన్ చామకూరి రాజు, స్థానిక సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, సర్పంచన గడ్డికొప్పుల రాజు, నల్లబెల్లి లింగన్న, డిప్యూటీ తహశీల్దార్ నర్సింహారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లహరి, వీరయ్య, యూనిట్ ఆఫ్ మాల జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, యూనిట్ ఆఫ్ మాల జిల్లా నాయకులు చిలకబత్తిని కనకయ్య, లక్ష్మణరావు, జమ్మి జయపాల్, వీఆర్ఏల జిల్లా అధ్యక్షుడు అజీజ్, మండల అధ్యక్షుడు మెంటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటం వద్ద నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిడివో కే.జమలారెడ్డి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలకు వినతిపత్రం అందచేసిన స్వీపర్ల సంఘం నేతలు




నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాల పార్టుటైమ్ స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్లు కలిసి వినతిపత్రం అందచేసారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్లు గత 42 రోజులుగా నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు నిరసన నిరవధిక సమ్మె చేస్తున్న విషయం విధితమే. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందచేసిన వారిలో ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమామ్ఖాదర్, ఉపాధ్యక్షుడు ఇస్లావత్ బాలియా, నాయకులు రాములు, హుస్సేన్, బాబు, సుక్క తదితరులు ఉన్నారు.

## ప్రజా వాగ్గేయకారులు గద్దర్కు నివాళి

కామేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :
వికాస వేదిక సామిత్య సంస్థ అలుపెరగని ప్రజా ఉద్యమ కారుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ఆటపాటలతో పల్లెలు, గల్లీలు నుండి నగరాల వరకు తన గొంతు వినిపించింది. ప్రజలను చైతన్య పరచిన గద్దర్ అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడి అనేక నిర్బంధాలకు చీకటి రోజులను చవిచూసిన ప్రజాకళాకారుడు జననాట్య మండలి వ్యవస్థాపకుడు గద్దర్కు వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్షులు, సాధనాల వెంకటస్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, వికాస వేదిక అధికార ప్రతినిధి, కామేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఫ్డీహెచ్ఎస్ ఫార్మసిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు ప్రజా గాయకుడు, వాగ్గేయ కారుడు గద్దర్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## తల్లాడలో ఘనంగా జయశంకర్ మాస్టర్ జయంతి

తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త
తల్లాడ గ్రామపంచాయితీ కార్యాలయంలో దివంగత ప్రొఫెసర్ జయశంకర్ మాస్టర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, విడిసి కమిటీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి తదితరులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.






## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుమ్మల



నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:
ఇటీవల అనాసాగరం మాజీ సర్పంచ్, మండల బిఆర్ఎస్ నాయకుడు మేళ్ళచెరువు నాగేశ్వరరావు మాతృవియోగంకు గురైనారు. మేళ్ళచెరువు నాగేశ్వరరావు తల్లిగారైన మేళ్ళచెరువు సుశీల మృతిని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని వాసవిభవన్ నందు జరిగిన దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై మృతురాలు సుశీల చిత్రపటం వద్ద పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు మేళ్ళచెరువు సుశీల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, అనాసాగరం గ్రామ సర్పంచ్ పాపినేని కరుణశ్రీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, మండల బిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, కొమ్మూరి నరేష్, చవళం వెంకటేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కడియాల నరేష్, వాకదాని నాగేశ్వరరావు, యెనికె జానకిరామయ్య, పాపినేని వెంకటనారాయణ, కోనేరు కిశోర్, బాలాజీ, ఎర్రబోయిన నర్సయ్య, మృతురాలి కుమారులు మేళ్ళచెరువు హనుమంతరావు, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్రావ్ ఠాకేను కలిసిన రేగూరి



నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్రావ్ఠాక్రేను ఆదివారం హైదరాబాద్లోని గాంధీభవన్ నందు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు, మండల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రేగూరి హనుమంతరావు మర్యాద పూర్వకంగా కలిసారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన మాణిక్రావ్ఠాక్రేకు వివరించి చెప్పారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులకు గాంధీభవన్లో ఎన్నికలు- ఓటర్ల జాబితా- మన బాధ్యతలు అనే తదితర అంశాల పై ఇచ్చిన శిక్షణా కార్యక్రమంకు మండల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రేగూరి హనుమంతరావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఎస్సైగా పి ప్రవీణ్కుమార్

కామేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :
కామేపల్లి ఎస్సైగా ప్రవీణ్కుమార్ నియమితులైయ్యారు. మహబూబాబాదన జిల్లా నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. దీంతో ఆది వారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఇంతకా లం ఇక్కడ పనిచేసిన ఎస్సై అన్నం కిరణ్కు మార్ ఖమ్మం బదిలీ అయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని నూతన ఎస్సై ప్రవీణ కుమార్ స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. నూతనఎస్సైకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించుకోవచ్చునని, యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ 89వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది, 1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ ప్రజలు ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా, హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్‌ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్న మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్ళు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. పనిచేయాలని తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం చేసిన పని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాను అనే లక్ష్యం పెట్టుకొని, తమ విధులను నిర్వహించాలని పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్, మేనేజర్ ఆదినారాయణ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్‌బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసిఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, డిఎస్ఓ ప్రభాకర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరగనుందని, జిల్లా అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి అనంతరం వరదల జరిగిన నష్టాలు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని, అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

# రాష్ట్ర ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సర్



**- ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా, తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి జయశంకర్ సర్ అని, ఆయన జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐలు సుధాకర్, రవి, నరసింహారావు, కృష్ణారావు, లాల్‌బాబు, ట్రాఫిక్ ఎస్సై నరేష్, ఆర్ఎస్సై చారీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి వ్యాయామం.. యోగాసనాలు చేయాలి

**-ఆహార అలవాట్లను క్రమ పద్ధతిలో తీసుకోవాలి**

**-ఐటిడిఏ డీడీ మణెమ్మ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి ఆహారపు అలవాట్లను క్రమ పద్ధతిలో తీసుకుంటూ ప్రతి రోజు వ్యాయామం యోగాసనాలు చేస్తే మనస్సు ఉల్లాసంగా ఉండడమే కాకుండా మేధాశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండవచ్చునని ఐటిడిఏ డీడీ మణెమ్మ అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలో కే.రేగుబల్లి -1బాలికల ఆశ్రమ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం యోగ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిడిఏ డీడీ మణెమ్మ మాట్లాడుతూ .. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు యోగ చేయడం యోగ ఎంతో అవసరం అని ఆమె విద్యార్థినిలకు తెలిపారు. రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో యోగ శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ గురు నరేష్, ఏటీడీవో నర్సింహారావు, రోటరీ క్లబ్ కార్యదర్శి రాజశేఖర్, పాస్ట్ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, అజయ్‌కుమార్, మునికేశవ్, రఫీ, నాగేశ్వరరావు, వసంతరావు, బాలాజీ, పలివెల రవికుమార్, విద్యాసాగర్, చలపతి, ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం డీ.నాగమణి పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఇల్లందు, ఇల్లందు టౌన్,
పాల్వంచ రూరల్,
భద్రాచలం టౌన్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం బ్యూరో ఇన్‌చార్జ్
సెల్: 8008003364
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా